WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జనవరి 28, 2025 | సంపుటి - 21 | సంచిక 131 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



మావోయిస్టుల నిర్మూలనలో

## కేంద్రం పైచేయి

- పూర్తిగా తుడిచిపెట్టే లక్ష్యంతా పనిచేస్తున్న బలగాలు
- ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో మావోలకు తప్పని తిప్పలు

4లో..

మహాకుంభమేళాలో

## పెరుగుతున్న రద్దీ

- 29న మౌని అమావాస్యకు పెరగనున్న భక్తులరాక
- దాదాపు పదికోట్ల మంది వస్తారని ప్రభుత్వ అంచనా



# ఏ భూమైనా మాయం రజాకార్ల నయం



నిర్వీర్యం చేయబడిన ఓ చెక్ డ్యామ్

## నక్షా రోడ్లు.. చెక్ డ్యాములు

## క్షణాల్లో కబ్జాలు..ప్రశ్నిస్తే కేసులు

- ప్రభుత్వ అధికారులైతే బదిలీలు
- ముచ్చింతల్ లో మరో ప్రభుత్వం !
- మాయాహోమ్ 'భూ' విధ్వంసం పార్టు 04

### నీటి నిల్వ ఉండకూడదనే..

గ్రామస్థాయి నుండి ప్రభుత్వ పెద్దల వరకు వీరి పలుకుబడి ఉందని, అందుకే మాయాహోమ్ ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాకుండా జీనోన్ కుంట నుండి, కట్ట మైసమ్మ చెరువు ద్వారా కిందకు వెళ్లే నీటికి బ్రిటిష్ కాలంలో చెక్ డ్యామ్ లు నిర్మించారు. ఇవి రైతులకు ఎంతో మేలు కలిగించేవిగా ఉన్నవి. భూగర్భ జలాల పెరుగుదలకు సైతం దోహద పడేవి. పశుపక్షాదులకు దాహం తీర్చే కేంద్రాలుగా విలసిల్లాయి. కానీ కాదేది కబ్జాకు అనర్హం అన్నట్టుగా ఇవన్నీ ప్రస్తుతం మాయమై పోయాయి. ఇక్కడ నీరు నిల్వ ఉండడం వల్ల వారి కబ్జాకు ఆటంకం కలుగుతుందని. అడ్డుగా ఉన్న అక్కడి అన్ని చెక్ డ్యాములను తొలగించేశారు. ఒక రకంగా చెప్పాలంటే ఈ గ్రామంలో మాయా హోమ్ చెప్పిందే వేదం. ఏం చేసినా ఎవరు ప్రశ్నించ కూడదు. ఎవరైనా అలా ప్రశ్నిస్తే వారికి అక్రమ కేసులతో నరకం చూపిస్తారని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో వీరి అరాచక పర్వంపై మాట్లాడ డానికి కూడా జంకుతున్నారు. ఇంత యదేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడుతూ, ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తున్నా, వారికి గల అంగ, ఆర్థిక, రాజకీయ పలుకుబడి మూలంగా ఎవరూ ప్రశ్నించటం లేదనే వాదనలున్నాయి.



వరిపంటగా మారిన నక్షా రోడ్డు

రంగారెడ్డి బ్యూరో, జనవరి 27(నినాదం) : జిల్లాలోని శంషాబాదు మండలం ముచ్చింతల్ లో మాయా హోమ్ చెరబడుతున్న 'భూ' గోస వింటుంటే వీరి కంటే నాటి రజాకార్లే నయమనిపిస్తోంది. వారు కేవలం పండించిన రైతుల పంటమాత్రమే పన్నురూపంలో దోచుకెళ్లేవారు. ఈ హోమ్ పేదల భూములతో పాటు ధర్జాగా ప్రభుత్వ భూముల్ని సైతం చెరబడుతోంది.వీరి దుర్మార్గాలపై ప్రశ్నించిన వారిని అక్రమ కేసుల్లో ఇరికించి కటకటాల పాలు చేస్తోంది.అధికారులైతే గంటల్లోనే బదిలీలు చేయిస్తోంది. మొత్తానికి ఈ మాయాహోమ్ ముచ్చింతల్ లో మరో ప్రభుత్వాన్ని నడుపుతోంది.

### రోడ్లు మూసి కష్టాల పాలు చేసి..

ప్రభుత్వ రోడ్లను కబ్జా చేసేందుకు సదరు సంస్థ చేసిన యత్నం, సర్వే నంబర్ 77 కాశ గుట్టను ఆక్రమించుకునేందుకు చేసిన ప్రయత్నాలను 'నినాదం' ఇదివరకటి కథనాలలో తెలుసుకున్నాం. పాలమాకుల కట్ట మైసమ్మ చెరువును చెరబట్టిన విషయం సైతం విదితమే. కాగా ఈ మాయాహోమ్ సంస్థ అరాచక పర్వంలో తాజాగా మరిన్ని భాగోతాలు బయటపడ్డాయి. ముచ్చింతల్ గ్రామంలోని రెవెన్యూ భూముల పరిధిలో గల నక్షా రోడ్లు సైతం మాయమైపోతున్నాయి.

సదరు గ్రామం నుండి అమీర్ పేట్ వెళ్లే దారిలో రైతులు తమ భూముల వద్దకు వెళ్లేందుకు నక్షా రోడ్డు కలదు. రాకపోకలకు అణువుగా లేకపోవడంతో ఈ రోడ్డును రైతులు తమ సొంత ఖర్చులతో మట్టి రోడ్డుగా నిర్మాణం చేసుకున్నారు. కాగా ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతుల భూములను మాయా హోమ్ బాధ్యులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి, రోడ్డును సైతం అందులో కలిపేసుకున్నారు. కొంతమంది రైతులు వారి ఒత్తిడికి తలొగ్గకుండా భూములను అమ్మేందుకు నిరాకరించారు. దీంతో వారు తమ పొలాలకు వెళ్లడానికి వీలు లేకుండా ఆ రోడ్డును మూసివేసి రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ఈ రోడ్డు వదలాలని, ఇది నక్షాలో ఉందని, సదరు రైతులు ప్రశ్నించినా ఫలితం లేకుండా పోయింది.

**ఇదే విషయమై సదరు రైతులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు సైతం చేశారు.**


దీంతో అప్పటి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే నిర్వహించి దానిని రోడ్డుగా నిర్ధారించారు. ఫలితంగా అధికారులను రెండు రోజుల్లోనే అక్కడి నుండి బదిలీ చేయించి, తమకు అనుకూలమైన వాళ్లను తెప్పించుకున్నారని,వారి సహకారంతో కబ్జాను యదేచ్ఛగా కొనసాగించినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. పైగా వారు అప్పటివరకు సేకరించిన భూములకు చెందిన రైతులతోనే అడ్డొచ్చిన రైతులపై అక్రమ కేసులు పెట్టించినట్లుగా బాధితులు తెలిపారు. ప్రస్తుతం ఆ రోడ్డు స్థలంలో వరి పొలం దర్శనమిస్తోంది.

### బిఆర్ఎస్ పాలకులతోనే పురుడు..

పదేళ్ల క్రితం ఏమీ లేని సదరు సంస్థ యజమానులు బిఆర్ఎస్ స్వార్థపూరిత, దుర్మార్గపు పాలన మూలంగానే లక్షల కోట్ల ప్రభుత్వ,ప్రజాసంపదను కొల్లగొట్టారనే విమర్శలున్నాయి. మారిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా వీరి అరాచకాలపై దృష్టిసారించాలని,లేకుంటే ప్రజాపాలన అప్రతిష్ట పాలు అయ్యే ప్రమాదముందని విష్లేశకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఈ మాయా హోమ్ ఆగడాలకు అడ్డుకట్టవేసి ముచ్చింతల్ గ్రామానికి విముక్తి కల్పించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రపంచాభివృద్ధిలో భారత యువత కీలక భూమిక

- వీరి భాగస్వామ్యం లేకుండా అభివృద్ధిని ఊహించలేం
- ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన



న్యూఢిల్లీ,జనవరి27(నినాదం): ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొం టున్న సమస్యలను తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. 2లో ..

తెలంగాణ ఆర్టీసీలో

## సమ్మె సైరన్

- హామీల అమలుకు జెఎసి సమ్మె నోటీసు

2

## వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియామకం సరికాదు

- తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వెల్లడి



## ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..

న్యూఢిల్లీ, నినాదం: బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వచ్చింది. దీంతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూసీసీ ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు

### ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం

- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల
- 6,15,677 మంది అర్హులకు లబ్ది
- 4,41,911 మంది ఖాతాల్లోకి రైతుభరోసా



హైదరాబాద్,జనవరి27(నినాదం): తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ది కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. 2లో ..

## మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..



- కానీ కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం
- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి : బండి సంజయ్

హైదరాబాద్,జనవరి27(నినాదం): మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. 2లో ..

## 9మంది అరెస్టు

కిడ్నీ రాకెట్ కేసులో కీలక విషయాలు

02

## సుప్రీకోర్టులో జగన్‌కు ఊరట

### బెయిల్ రద్దు పటిషన్ తిరస్కరించిన ధర్మాసనం

- కేసును బదిలీ చేయాల్సిన అవసర లేదని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుతో రఘురామ పిటిషన్ ఉపసంహరణ

2





## మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన..

ముగిసిన పాలకవర్గ పదవీ కాలం

### ప్రత్యేక అధికారుల నియామకం

### సమస్యలపై స్పెషల్ ఆఫీసర్లు దృష్టి సారించేనా..?

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగిసిపోయింది. 2020 జనవరి 27న ఆయా మున్సిపల్, పురపాలక, కార్పోరేషన్ లలో బాధ్యతలు చేపట్టిన పాలకవర్గాలకు ఈ నెల 26తో పదవీకాలం ముగిసింది. ఈ క్రమంలో ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణల అనంతరం పాలకవర్గాలకు అధికారులు ఘన సన్మానాలు చేసి వీడ్కోలు పలికారు. ఐదేండ్ల పాటు పరిపాలన అందించిన పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ఇక ప్రత్యేక అధికారుల పాలన షురూ కానుంది. అయితే ప్రజల ఓట్లతో గెలిచిన పాలకవర్గాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించినట్లుగానే ప్రత్యేక అధికారులు సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయనే ఆరోపణలు ఉండగా మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన ఎలా ఉంటుందనే చర్చ మొదలైంది. ▸▸తరువాయి2లో




## రేవంత్ కంటే కేసీఆర్ పాలనే బాగుంది

- సీఎం రేవంత్‌పై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- రైతుబంధును ఎగ్గొట్టాడని రైతుల శాపనాలు
- పథకాలపై నిలదీతలతో సమాధానాలు చెప్పలేకపోతున్నాం
- వైరల్ అవుతున్న రాజగోపాల్‌రెడ్డి వీడియో

2

# ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం




రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బంది ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు పక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

# రేవంత్ కంటే కేసీఆర్ పాలనే బాగుంది

**మునుగోడు, నినాదం:**
కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ ప్రభుత్వంపై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతు బంధును ఎగ్గొట్టామని, రైతు భరోసాలో ఇచ్చిన హామీ మేరకు కాకుండా కొంత నగదు తగ్గించామని, గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు (ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు) ప్రారంభోత్సవంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మసీదుగూడెంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 'తమకు రైతు రుణమాఫీ కాలేదని, రైతుబంధు రాలేదని గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వాన్ని తిరుడున్నారు. అంతా కేసీఆర్ పాలనే బాగుండేదని మెచ్చుకుంటున్నారు' అని అన్నారు. 'రైతుబంధును మధ్యలో ఒకసారి ఎగ్గొట్టినం. రైతు భరోసాలో ఇచ్చిన హామీ మేరకు కాకుండా, కొంత నగదును తగ్గించినం. అందుకే గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారు. అదే రూ.2 లక్షల రుణ మాఫీ అయినోల్లు మాత్రం జేబులో వేసుకొని సప్పుడు చేస్తలేరు. ఎన్ని అప్పులు చేసైనా పథకాలు అమలు చేస్తాం' అని అన్నారు. ఇందుకు సంబంధించిన ఓ ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సొంత పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైనే రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడంతో.. ప్రతిపక్షాలు ఆ వ్యాఖ్యలను ఆయుధంగా చేసుకుంటున్నాయి. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్? ప్రభుత్వం పూర్తిగా ఫెయిలైందని, ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొంటున్నారు. ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పేర్కొంటున్నారు.

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది.. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ.. మరోవైపు జగన్ పై ఉన్న కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు గతంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.. రఘురామ కృష్ణంరాజు పిటిషన్ పై జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారణ జరిపింది.. చివరకు ఆ పిటిషన్‌ను డిస్మస్ చేస్తున్నట్టు వెల్లడిరచింది.. ఇక, జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ ను ఉపసనీహరించుకున్నారు పిటిషనర్.. ఈ పరిణామాలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించినట్టు అయ్యింది..అయితే కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించిన సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది. గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టు... రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దు, కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేశారు. గతంలో ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందుకు వెళ్లింది. గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదని.. ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ కూడా డిస్పోజ్ చేయలేదని రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బదిలీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు గత విచారణలోనే చెప్పిందని.. తాము ఇప్పుడు కేసు మానిటరింగ్ పూర్తి స్థాయిలో జరగాలని కోరుతున్నామని తెలిపారు. అయితే.. సీబీఐ కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ సీబీఐ అఫిడవిట్ దాఖలు చేసిందని దర్యాప్తు సంస్థ తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

# మావోయిస్టుల నిర్మూలనలో కేంద్రం పైచేయి

అర్బన్ నక్సలైట్లుగా గుర్తించిన వారిని సైతం అంత మొందిస్తున్నారు. కేసులతో వేధిస్తున్నారు. నక్సల్స్‌కు ప్రజాదరణ లేకుండా చేయడం, వారిని మట్టుపెట్టడం అన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది. సమస్యఎంతటి తీవ్రమైనదైనా, దాన్ని సరిగా అర్థం చేసుకోకపోతే అది మరింత జటిలం కావచ్చు. సాయుధ దళాలు అడవుల్లోకి బాగా లోపలికి చొచ్చుకుపోగలుగుతున్నవి.

# 9మంది అరెస్టు

హైదరాబాద్:
తెలంగాణ వ్యాప్తంగా సంచలనం రేపిన కిడ్నీ రాకెట్ కేసులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఎల్బీనగర్ వేదికగా అలకనంద హాస్పిటల్‌లో గుట్టుగా సాగుతున్న కిడ్నీ మార్పిడి రాకెట్ గుట్టు తేల్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో చాలామంది డాక్టర్లు కూడా ఉన్నారు.

# మహాకుంభమేళాలో పెరుగుతున్న రద్దీ

**మహాకుంభమేళాలో పెరుగుతున్న రద్దీ**
**29న మౌని అమావాస్యకు పెరగనున్న భక్తులరాక**
**దాదాపు పదికోట్ల మంది వస్తారని ప్రభుత్వ అంచనా**



ప్రయాగ్‌రాజ్, నినాదం :

మహాకుంభమేళాలో రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. దీంతో రోజురోజుకూ రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో ప్రత్యేకం కానుంది. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే.. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది.. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగుతోంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. జనవరి 29 ఈసారి మహాకుంభమేళలో అద్వితియమైన రోజు. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినంగా చెబుతున్నారు. మహాకుంభమేళలో స్నానమాచరించ డమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు..మౌని అమావాస్య ధ్యానానికి జ్ఞానానికి చిహ్నం. ఆరోజు మౌనంగా వుంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు. మహాకుంభమేళానే ఎంతో మహిమాన్వితం. ఇక ఈసారి మౌని అమావాస్య కలిసిరావడం మరెంతో శుభప్రదం.. ప్పటికే మహా కుంభ మేళాలకు కోట్లలో తరలి వస్తున్నారు భక్తులు.ఇక మాఘ మాస మౌన అమావాస్య ఒక్కరోజే పది కోట్లకు మంచి భక్తులు తరలి వస్తారనేది అంచనా. మౌన అమావాస్య కోసం భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈసారి ప్రయాగ్ రాజ్‌లో యువతరం జోరు వెల్లి విరుస్తోంది. ఎక్కడ చూసినా యువోత్సాహం కనిపిస్తోంది. పీఠాధిపతులు, సన్యాసులు, నాగా సాధువులు, పెద్దవాళ్లకు దీటుగా యువత కన్పిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో కుంభమేళలో పాల్గొంటున్నారు. కుంభమేళాకు వస్తున్న యువత గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.. దేశంలోని యువత తమ ఆచార సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడతాయని ప్రధాని మోడీ అన్నారు. ఇక మౌని అమావాస్య కోసం దేశ విదేశాల నుంచి యువత ప్రయాగ్ రాజ్ పయనమైంది. జనవరి 29 బుధవారం.. మాఘమాస మౌని అమావాస్య మహాకుంభ మేళ సందడి మరింత పెరగనుంది. అందుకు తగ్గట్లుగా ఏర్పాటు సాగాయి.

# మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన..



## 139 మున్సిపాలిటీలు, 16 కార్పొరేషన్లు

రాష్ట్ర వ్యాప్తంగా 139 మున్సిపాలిటీలు, 16 కార్పోరేషన్‌లు ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మేజర్ గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా, మున్సిపాలిటీలను కార్పోరేషన్‌లుగా ఏర్పాటు చేశారు. ఆయా మున్సిపాలిటీ, కార్పోరేషన్‌లలో మొన్నటి వరకు పాలకవర్గాల పాలన ఉండగా సోమవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమయ్యింది. అయితే రాష్ట్రంలోని 128 మున్సిపాలిటీల్లో పాలక మండళ్ల గడువు ఆదివారంతో ముగిసింది. దీంతో ఆ పురపాలికల్లో పాలన కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ జీవో 15 విడుదల చేశారు.

## మరో ఏడాది పాలకవర్గాల చేతుల్లోనే..

గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్, ఖమ్మం, అచ్చంపేట, కొత్తూరు, నకిరేకల్, సిద్దిపేట, జడ్చర్ల మున్సిపాలిటీలకు మాత్రం 2021లో ఎన్నికలు జరిగాయి. మరో నాలుగు మున్సిపాలిటీలు ఏజెన్సీ పరిధిలో ఉన్న పాల్వంచ, మణుగూరు, మందమర్రి, జహీరాబాద్‌లకు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో మరో ఏడాది పాటు పాలకవర్గాల పాలనే సాగుతుందని అధికారులు చెబుతున్నారు.

## అదనపు కలెక్టర్లు...ఆర్డీఓలు..

మున్సిపల్, కార్పోరేషన్ పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లకు జిల్లా అదనపు కలెక్టర్‌లు, ఆర్డీఓను ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతుండగా ఇక మున్సిపాలిటీలు,కార్పోరేషన్‌ల పగ్గాలు ప్రత్యేక అధికారుల చేతికి వచ్చాయి.

## ప్రజా సమస్యలపై దృష్టి..

మున్సిపాలిటీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు ఇక పాలన చేపట్టనున్నారు. అయితే ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారులు ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి, ఈ క్రమంలో మున్సిపాలిటీ, కార్పోరేషన్‌లలో ప్రత్యేక అధికారులు చేపట్టే పాలనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఇప్పటికే జిల్లా స్థాయి అధికార బాధ్యతలు నిర్వహించే అధికారులు మున్సిపల్, కార్పోరేషన్‌లలో నెలకొనే సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక

ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారం జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగిం చాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యువత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

**హైదరాబాద్, నినాదం:**
తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. 'మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయి. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదు. యూనియన్లు రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారు.' అని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే.. వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు.


# వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియామకం సరికాదు

**హైదరాబాద్, నినాదం:**
వీసీల నియామకంలో యూజీసీ గైడ్‌లైన్స్‌పై తెలంగాణ ఉన్నత విద్యామండలి స్పందించింది. గైడ్‌లైన్స్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణా రెడ్డి తెలిపారు. వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియమించాలనుకోవడం సరికాదన్నారు. యూజీసీ గైడ్‌లైన్స్.. ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. 'యూజీసీ గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర యూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయి. వర్సిటీలు స్వతంత్రంగా ఉండాలి. ఈ అంశంపై మేం ఒక కమిటీ వేసుకున్నాం. కమిటీ ఇచ్చే రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం' అని బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రాల పరిధిలోని విశ్వవిద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపిన సంగతి తెలిసిందే. వీటి ప్రకారం వీసీలను నియమించే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి దఖలు పడతాయి.

# ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..

ఈ సందర్భంగా ప్రతి ఏటా జనవరి 27ని ఉత్తరాఖండ్‌లో యూసీసీ డేగా జరుపుకోనున్నట్లు సీఎం ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరి 7న యూసీసీ బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం పొందింది. 2024, మార్చి 11 ఆ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఓకే చెప్పిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని ఈ ఏడాది జనవరిలో పూర్తిగా అమలు చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు. కాగా, పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటి నుంచి గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది.

# మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..



సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనే లేదన్నారు. ''మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ధి చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? అంటూ ప్రశ్నలు కురిపించారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణించాలి




**కొమురం భీం ఆసిఫాబాద్ (ప్రతినిధి, జనవరి 27(నినాదం న్యూస్):** యువకులు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సోమవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండల కేంద్రంలో వాలిబాల్, కబడ్డీ పోటీలను ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రారంభించారు. క్రీడల వల్ల యువకుల్లో స్నేహభావం నెలకొంటుందని అన్నారు. శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. ఈ పోటీలలో కబడ్డీ 40 జట్లు, వాలీబాల్ 40జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా చింతల మానేపల్లి మండల కేంద్రంలో ఆరే సంఘ భవనానికి రూ. 10 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆరే సంఘస్తులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడం గణపతి, చింతలమానేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, కౌటాల మాజీ ఎంపీపీ బి .విశ్వనాథ్, టిపిసిసి సభ్యులు అర్షద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సహకార సంఘం ఉపాధ్యక్షుడు తొంటిరే మారుతి, రాచకొండ శ్రీవర్ధన్, సహిర్ అలీ, ఉమామహేష్, బండు, కేవల్ శౌరి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda**

**చార్మినార్ బ్రాంచ్**
22-7-294, పోస్ట్ ఆఫీస్ నిజాంబాగ్, జుబ్లీ దగ్గర, దేవాన్ దేవ్డి, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500002

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | దేవరగట్ల వివిఎల్ రాఘవేందర్, 11-14-100, రోడ్ నెం. 5, సాయి బాబా గుడి దగ్గర, హరిపుర కాలనీ, కొత్తపేట, సరూర్‌నగర్ (మండలం), రంగారెడ్డి | మొత్తం బకాయిలు: రూ. 14,70,000/- + ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle: MAHINDRA SCORPIO N 2WD G MT Z4 7STR BSVI Reg. No. TS07KJ0680 Chassis No. MA1TJ2ZC6P6A90145 Engine No. ZCP4A70410 Model: 28/02/2023 Colour: C1NPOLBLACK MFG Month/Year:01/01/2023 | రూ. 10,30,000/- (రూపాయలు పది లక్షల ముప్పై వేలు మాత్రమే) | రూ. 1,03,000/- (రూపాయలు ఒక లక్ష మూడు వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

ఖతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 09390015181219, IFSC కోడ్ BARB0CHARMI, బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, చార్మినార్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 28.02.2025, శుక్రవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 27.02.2025, గురువారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/ బిడ్డర్లు వాహనమును తేది: 26.02.2025, బుధవారము ఉ. 10.00 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (బ్రైట్ సెక్యూరిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, 2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్-500028 పార్కింగ్ యార్డు వద్ద తనిఖీ చేసుకొనవచ్చును). ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316552 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు **https://bob.auctiontiger.net** కు రిఫర్ చేయవలెను).

తేది: 27.01.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: కరీంనగర్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MLAP0109002325 | గాదె లక్ష్మీ, గాదె కుమార్ & మొగిలి కనకయ్య | తెలంగాణ, పిన్-505209, కరీంనగర్, పిఓ గోదావరిఖని, మారేడుపాక, స్వప్న ఫైర్ వర్క్స్ దగ్గర, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, జనగాన్ రెవెన్యూ గ్రామం, సంజయ్ గాంధీ నగర్ (Pta.no- 1104044649) వద్ద ఇ.నెం. 17-1-4-2/1, గల యావదాస్తి. | 25-12-2024 | 847008 | 2223375 & 555844 | 03-02-2025 | 28.02.2025 న మ॥ 3.00గం॥ల వరకు |

వేలం ప్రదేశము: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-10-1324, మెయిన్ రోడ్, కోర్ట్ చౌరస్తా, కరీంనగర్-505001.
నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్ముటకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 28.01.2025, ప్రదేశము: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


# ఆశావాహుల్లో ఆందోళన..!

- **స్థానిక పోరుకు సిద్ధమవుతున్న సర్కార్**
- **రిజర్వేషన్లపై ఉత్కంఠ**




**కోదాడ,జనవరి 27(నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్నందున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆశావాహుల్లో ఆందోళన మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే కూడా పూర్తి కావడంతో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. గతేడాది ఫిబ్రవరి 1న సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ప్రత్యేక అధికారుల పాలన కూడా పూర్తయ్యి ఏడాది కావస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలు నిర్వహించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఇప్పటికే గ్రామ పంచాయతీల వారీగా వార్డు ఓటర్ల జాబితాను కూడా సిద్ధం చేశారు.

**రిజర్వేషన్లపై కొనసాగుతున్న ఉత్కంఠ..!!**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ చట్టాన్ని తీసుకొచ్చి పదేళ్లపాటు రిజర్వేషన్లు కొనసాగాలని చట్టం చేసింది. కాగా కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో రిజర్వేషన్లు మారనున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందా లేదా అని బీసీలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కొన్నిచోట్ల జనరల్ రిజర్వేషన్లపై ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు రిజర్వేషన్ మారితే తమ పరిస్థితి%శి%టని సతమతమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో రిజర్వేషన్లు ఎటు తేలక పోవడంతో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

**ఇద్దరు పిల్లల నిబంధన అడ్డంకి కానుందా..?**

ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగుతుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదన రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది. పాత నిబంధనలే కొనసాగించాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించింది. 1994లో ఉమ్మడి రాష్ట్రంలో ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలిక పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు.గత 30 యేండ్ల గా ఈ నిబంధనే కొనసాగుతుంది.ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధన మార్చి ఇద్దరి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ అంశాన్ని సవరించే అవకాశం రేవంత్ సర్కార్ కు ఉన్నందున మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నారు.

**ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే పనిలో..!!**

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కోదాడ, అనంతగిరి, నడిగూడెం, మోతే, చిలుకూరు ,మునగాల మండలాలలో గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు అనుభవించిన నాయకులు ఎక్కువ శాతం 'కారు' దిగి 'హస్తం' గూటికి చేరారు. పాత కాంగ్రెస్ నాయకులతో పాటు కొత్త కాంగ్రెస్ నాయకులు సమిష్టి కృషి చేసి కోదాడ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్తమ్ పద్మావతి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారు. స్థానిక పోరులో గెలవాలంటే తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరికైతే ఉంటాయో వారిదే విజయం అంటూ ప్రచారం జోరుగా సాగుతుంది. ఆశావాహులు ఇప్పటినుండే స్థానిక ఎంఎల్ఏ ని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లుగా తెలుస్తుంది. అంతేకాకుండా మండల ముఖ్య నాయకులతోటే పాటు గ్రామస్థాయి నేతలను కూడా కలుస్తూ ఎన్నికల బరిలో ఉండిపోతున్నట్లుగా ఆశావాహులు సంకేతాలు ఇస్తున్నారు. మరి కొంతమంది అయితే పైసలు ఖర్చు పెడుతూ గ్రామంలో ఉన్న స్నేహితులను బంధువులను ముఖ్యులను కలుస్తు స్థానిక పోరులో ఉన్నామంటూ వారి మనసును చూరగొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఉత్కంఠకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు తెరదించుతుందో చూడాలి.


## మాజీ ఎమ్మెల్యే అక్రమాస్తులపై
# విచారణ చేపట్టాలి

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదె ప్రవీణ్‌కుమార్**




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్ ):** నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అక్రమ ఆస్తులపైన ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదె ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ స్వరాష్ట్రం సాధించుకున్న నాటి నుండి తెలంగాణలో భూముల విలువలు లక్షలల్లో పెరిగాయని పదేపదే చెప్పినప్పటికీ అదే పార్టీకి చెందిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్త మాత్రం తాను కొన్న భూమి 2019 లో మాక్లూర్ మండల కేంద్రంలో, సర్వే నంబర్ 995/ఇ నందు 20 గుంటల భూమి రూ.75300 కొనుగోలు చేసినట్లు ఎన్నికల కమిషన్ కు నివేదిక సమర్పించాడని, తిరిగి అదే ఆస్తి 2023 లో రూ. 25 లక్షలుగా చూపించారని, అదేవిధంగా 2021 లో మాక్లూర్ మండల కేంద్రంలో సర్వే నంబర్లు 1068/ఆ,1068,1058/అ 2లో మొత్తం 9 ఎకరాలు కేవలం 4లక్షల 3 వేల 598 లకు కొనుగోలు చేసినట్లు చూపించాడని,మళ్ళీ 2023లో అదే భూమి 1 కోటి 23 లక్షల ధర అని చూపించారని అన్నారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఈర్ల శేఖర్ తదితరులున్నారు.

## ఎస్పి చేతులమీదుగా ప్రశంసాపత్రం
## అందుకున్న ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట, జనవరి 27(నినాదం న్యూస్):** దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గత సంవత్సర నేర నిరోధాలకు ప్రథమ భూమిక పోషించిన ఎస్సై సాయి కిషోర్ రెడ్డిని అభినందిస్తూ 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ చేతుల మీదుగా సోమవారం ప్రశంస పత్రాన్ని జిల్లా పోలీసు కార్యాలయం నందు అందుకున్నారు. దమ్మపేట మండలానికి రహస్యంగా సరఫరా అయ్యే గంజాయిని తన సిబ్బందితో ఎంతో చాకచక్యంగా తనదైన శైలిలో అదుపులోకి తెచ్చిన ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి జిల్లాలోనే అత్యుత్తమ ల్యాండ్ ఆర్డర్ కాపాడే రెండవ ఎస్సై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎస్సై ప్రశంస పత్రం అందుకోవడం తమకు ఎంతో గర్వకారణం అని దమ్మపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# భూమి పునరుద్ధరణ కోసం స్వచ్ఛంద కార్యాచరణ







**హైదరాబాద్, జనవరి 27(నినాదం న్యూస్):** భూమి పర్యావరణ పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తూ, సరస్సు చుట్టుపక్కల శుభ్రపరిచే కార్యక్రమాన్ని ASEZ (A to Z Save the Earthవిశ్వవిద్యాలయ విద్యార్థుల స్వచ్ఛంద సమూహం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంజీవయ్య పార్క్ వద్ద ఉదయం 8:30 గంటలకు ప్రారంభమైంది. దాదాపు 200 ASEZ సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యమై సరస్సు చుట్టుపక్కల శుభ్రపరిచారు. కాలేజీ విద్యార్థుల సమూహం పర్యావరణ పరిరక్షణలో తమ బాధ్యతను చాటిచెప్పింది. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. "యువతగా మీరు చేపట్టిన ఈ పర్యావరణ కార్యాచరణ గొప్పది, మమ్మల్ని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి మీకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్యమైన పాత్ర పోషించవచ్చని ప్రదర్శించింది ASEZ గ్రూప్ చేపట్టిన ఈ కార్యక్రమం భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు కుమారుడు మరియు గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు, జర్నలిస్టు యువత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జితేందర్ రావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ మరియు జెఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ శ్రీ వి. బాలకిష్టి రెడ్డి, రామ్‌గోపాల్‌పేట్ కార్పొరేటర్ సుచిత్ర పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 90 ఫిర్యాదులు




- **సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్లు ఆదేశాలు..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి27(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (90 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**HDB FINANCIAL SERVICES**

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు బట్వాడా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా సం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ రాఘవేంద్ర మోటార్స్, పి.నెం. 91, టెలికాం కాలనీ, అల్మాస్‌గూడ, మేడిబౌలి బాలాపూర్, హైదరాబాద్-500097, తెలంగాణ. మరియు పి.నెం. 932, పడమటి భాగం సర్వే నెం. 98, 99, 100, 101 & 112, అల్మాస్‌గూడ గ్రామం, బాలాపూర్ మండలం, హైదరాబాద్-500097. 2. మద్ది బాలామణి, ప్లాట్ నెం. 932, న్యూ తిరుమల నగర్, అల్మాస్‌గూడ, శ్రీ సాయి హోమ్స్ దగ్గర, హైదరాబాద్-500097, తెలంగాణ. 3. మద్ది శ్రీనివాస్ రెడ్డి, ప్లాట్ నెం. 932, న్యూ తిరుమల నగర్, అల్మాస్‌గూడ, శ్రీ సాయి హోమ్స్ దగ్గర, హైదరాబాద్-500097, తెలంగాణ. | 23666347 | ఎన్‌పిఏ తేది: 02.01.2025 డిమాండ్ నోటీసు తేది: 14.01.2025 | తేది: 10.01.2025 నాటికి రూ. 19,84,517.10 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు తదుపరి వడ్డీ అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥ అదనము |

**సెక్యూరిటీల షెడ్యూల్-1:** ఎస్ఆర్ఓ ఎల్‌బినగర్, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం అల్మాస్‌గూడ వద్ద సర్వే నెం.లు 98, 99, 100. 101 & 112 మరియు 133 చ.గ.లు లేదా తత్సమానమైన 111.20 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 932 పడమటి భాగములో (1196 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్, 1196 చ.అ.లతో పార్కింగ్ మరియు 1వ అంతస్తు ఏరియా కలిగి) మొత్తం 2392 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగి ఇ.నెం. 15-932 పడమటి భాగము (పిటిఐఎన్ నెం. 1177032328) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 931, తూర్పు: ప్లాట్ నెం. 932 మధ్య భాగము, పడమర: 20' వెడల్పు రోడ్డు.

తేది: 28.01.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



**HDB FINANCIAL SERVICES**

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు బట్వాడా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా సం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. లక్ష్మి ఆన్‌లైన్ సర్వీసెస్, ఇ.నెం. 8-226/ ఎన్‌హెచ్ 65, సర్వీస్ రోడ్, శ్రీ వెంకటేశ్వర టాకీస్ కాంప్లెక్స్, ఉరుమడ్ల రోడ్, చిట్యాల, నల్గొండ-508252, తెలంగాణ. మరియు ప్లాట్ నెం. 39 & 40, సర్వే నెం. 344, చౌటుప్పల్ గ్రామం, మండలం: చౌటుప్పల్, నల్గొండ-508252. 2. వెంకటేశం పెద్దగోని, ఇ.నెం. 5-350/3, హనుమాన్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, చౌటుప్పల్, నల్గొండ-508252, తెలంగాణ. 3. రమేష్ పెద్దగొండి, ఇ.నెం. 5-350/3, హనుమాన్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, చౌటుప్పల్, నల్గొండ-508252, తెలంగాణ. 4. పెద్దగోని ధనమ్మ, ఇ.నెం. 5-350/3, హనుమాన్ నగర్, చౌటుప్పల్, నల్గొండ-508252, తెలంగాణ. 5. పి. అంజయ్య, ఇ.నెం. 5- 350/3, హనుమాన్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, చౌటుప్పల్, నల్గొండ-508252, తెలంగాణ. 6. స్వప్న పెద్దగోని, ఇ.నెం. 5- 350/3, హనుమాన్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, చౌటుప్పల్, నల్గొండ-508252, తెలంగాణ. 7. పెద్దగోని మౌనిక, ఇ.నెం. 5- 350/3, హనుమాన్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, చౌటుప్పల్, నల్గొండ-508252, తెలంగాణ. | 37180220 | ఎన్‌పిఏ తేది: 03.12.2024 డిమాండ్ నోటీసు తేది: 14.01.2025 | తేది: 10.01.2025 నాటికి రూ. 70,29,973.40/- మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు తదుపరి వడ్డీ అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥ అదనము |

**సెక్యూరిటీల షెడ్యూల్-1:** నల్గొండ జిల్లా, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ గ్రామంలో సర్వే నం. 344లో 300 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 39 మరియు 40 యావదాస్తి.

తేది: 28.01.2025, ప్రదేశం: నల్గొండ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



**HDB FINANCIAL SERVICES**

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు ర శీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా సం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. హరి ప్రియ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, ప్లాట్ నెం.6, సరస్వతి నగర్ కాలనీ, లోత్కుంట, అల్వాల్, హైదరాబాద్-500010, తెలంగాణ. మరియు: ప్లాట్ నెం.25 (పార్ట్) సర్వే నెం.21(పి), 22(పి) మరియు 23(పి), గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు, హైదరాబాద్-500010. 2. భక్తవత్సల లక్ష్మీ భవాని, ప్లాట్ నెం.25(పి), ప్రశాంత్ విహార్ కాలనీ, కౌకూర్, అల్వాల్, హైదరాబాద్-500010, తెలంగాణ. 3. రాధా కృష్ణ భక్తవత్సల, ప్లాట్ నెం.25, ప్రశాంత్ విహార్ కాలనీ, కౌకూర్, అల్వాల్, హైదరాబాద్-500010, తెలంగాణ. | 31150310 | ఎన్‌పిఏ తేది 02.01.2025. డిమాండ్ నోటీసు తేది 14.01.2025 | 10.01.2025 నాటికి రూ. 70,90,848/- మరియు వాస్తవముగా విడిపించుకునేంత వరకు అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు & ఛార్జీలు మొదలైనవి |

**సెక్యూరిటీల షెడ్యూల్ - 1:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అల్వాల్ సర్కిల్ మరియు మండలం (పూర్వపు రంగారెడ్డి జిల్లా మరియు మల్కాజ్గిరి మండలం) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కౌకూరు గ్రామం వద్ద ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన 2300 చదరపు అడుగుల ఆర్ సి సి రూఫ్ కట్టుబడి ప్రదేశంతో 145.83 చదరపు గజాలు లేదా 121.91 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సర్వేనెం. 21(పి), 22(పి) మరియు 23 (పి) లలోని ప్లాట్ నెంబర్ 25 (భాగము) లో సగం పూర్తి అయిన నివాస డూప్లెక్స్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.24, దక్షిణం: ప్లాట్ నెం.25 (భాగం), తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.34

తేది: 28-01-2025, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్



**HDB FINANCIAL SERVICES**

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు ర శీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా సం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. ఎ వన్ క్రాకరీ స్టోర్, ఇం.నెం.22-4-553/16/5, చడోకి మసిద్, యాకుత్‌పురా సర్కిల్, 25, హైదరాబాద్-500023, తెలంగాణ. మరియు: మున్సిపల్ నెం.17-3బి-324, చంద్ర నగర్, యాకుత్‌పురా, హైదరాబాద్-500023. 2. అబ్దుల్ జలీల్, ఇం.నెం. 22-4-553/16/5, చడోకీ మసీద్, యాకుత్‌పురా, హైదరాబాద్-500023. 3. వాసిమ్ ఉన్నిసా బేగం, ఇం.నెం. 17-3బి-324, చంద్ర నగర్, యాకుత్‌పురా, హైదరాబాద్-500023. 4. అబ్దుల్ జలీల్, 17-3బి-324, చంద్ర నగర్, యాకుత్‌పురా, చార్మినార్, హైదరాబాద్-500023, తెలంగాణ. | 13603486, 24599216 | ఎన్‌పిఏ తేది 02.01.2025. డిమాండ్ నోటీసు తేది 14.01.2025 | 10.01.2025 నాటికి రూ. 53,82,664/- మరియు వాస్తవముగా విడిపించుకునేంత వరకు అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు & ఛార్జీలు మొదలైనవి |

**సెక్యూరిటీల షెడ్యూల్ - 1:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యాకుత్ పుర, చంద్ర నగర్ (స్లమ్ ఏరియా) వద్ద ఉన్న 84. 00 చదరపు గజాలు లేదా 70.24 చదరపు మీటర్లు విస్తీర్ణం పిటిఐఎన్ నెం. 1041722575 తో జిహెచ్ఎంసి నెం. 17-3బి-324 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం రోడ్డు, దక్షిణం: పొరుగువారిది, తూర్పు: యూసుఫ్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు.

తేది: 28-01-2025, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్


# ఏఎంసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారస్తులు

**ఖమ్మం, జనవరి27( నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధన ప్రకారం వ్యాపారాలు చేసుకుంటున్న ప్రతి వ్యాపారస్తుడికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏఎంసీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు అన్నారు. సోమవారం జిల్లా కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎర్రగడ్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్లను ఖమ్మం జిల్లా కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుడు సంఘం అధ్యక్షులు తోట రామారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులు గోపి శెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి గోళ్ళఅవినాష్, కోశాధికారి జక్కుల రామకృష్ణ, వైస్ చైర్మన్ నల్లగట్ల వెంకటేశ్వర్లు, పత్తి రవి కుమార్, నాళ్ళ సతీష్ కార్యవర్గ సభ్యులు వెంపటి వెంకన్న, మునగాల వెంకన్న,ఆర్. రాజేంద్ర,నరసింహారావు .గిరి బి. రామకృష్ణ,.నగేష్ సిహెచ్. వీరభద్రం, బాలచందర్, తోట వీరభద్ర%శీ% ,జి . రాజేంద్ర. తదితర సభ్యులు పాల్గొన్నారు.





# మావోయిస్టులకు కాలం చెల్లిందా ?

మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో వరుసబెట్టి నేతలు నేలకు ఒరిగారు. కేంద్రం కూడా మావోల అణచివేతకు పకడ్బందీ వ్యూహంతో అడుగులు వేస్తోంది. ప్రజల్లో వారికి స్థానం లేకపోవడం కూడా అణచివేతకు వ్యతిరేకత రావడం లేదు. ఎన్‌కౌంటర్లు జరిగినా పెద్దగా స్పందన రావడం లేదు. ఇకపోతేగతంలో తెలంగాణ, ఎపిల్లో వారి పట్టుబాగా ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ రెండు రాష్ట్రాల్లో పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయి. కేవలం ఛత్తీస్‌ఘడ్‌లో మాత్రమే కొంత ప్రభావం చూపుతున్నారు. అదికూడా అడవులకే పరిమితం కావడం, అడపాదడపా చిన్నాచితకగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేస్తున్నారు. అడవిచుట్టూ ఉన్న గిరిజనులు కూడా తుపాకులకు భయపడి వారికి సలాం కొడుతున్నారు. అయితే ఎన్‌కౌంటర్లలో అందరూ నేలకు ఒరిగినా ఒక్క గిరిజనులు లేదా గిరిజన ప్రజలు కన్నీరు కార్చడం లేదు. కారణమేమంటే మావోలు ప్రజలతో సంబంధాలను వదులుకున్నారు. ప్రజలకు దూరంగా ఉంటున్నారు. ప్రజా ఉద్యమాలు ఆగిపయాయి. ప్రజల పక్షాన కొట్లాడడం లేదు. అందుకే మావోయిస్తు పార్టీ చివరి శ్వాస తీసుకుంటున్నది.నక్సలైట్ విముక్త భారత్ కోసం సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో వందలాదిమంది మావోయిస్టులను నేల కూల్చారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ల్లోని అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణ స్పందన ఇది. మావోయిస్టు లకు ఇక స్థానం లేదని, నక్సలిజం అంతరించిందని అన్నారు. తుపాకీతో రాజ్యం సాధించడం కల్ల అని తేలిపోయింది. భారత సైన్యం పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పడం లేదు. దేశ సైనిక సంపత్తి,టెక్నాలజీ, ఇతర వనరులతో పోల్చితే మావోయిస్టు పార్టీకి ఉన్న బలం చాలా తక్కువని చెప్పక తప్పదు. అలాగే బయట దేశాల నుంచి అందే సహాయం కూడా బాగా తగ్గిపోయింది. రిక్రూట్‌మెంట్ కూడా ఆగిపోయింది. యువత ఉద్యోగాన్వేషణలో పడిరది. చచ్చ ఇసాధించేకన్నా బతికుండగానే సాధించుకోవాలన్న పట్టుదలతో యువత కెరీర్‌పై దృష్టి పెట్టింది. నాటి పీపుల్స్ వార్... మావోయిస్టు పార్టీగా మారాక 'సైనికీకరణ'కు ప్రాధాన్యం పెరిగింది. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఏర్పాటు, కంపెనీలు, బెటాలియన్లు, ప్లాటూన్లు పెరిగాయి. దట్టమైన అడవుల్లో, సురక్షిత, దుర్భేద్యమైన ప్రాంతాల్లో మాత్రమే మావోయిస్టు గెరిల్లా ఆర్మీ సంచారం సాధ్యం. అందుకే మావోయిస్టులు ఛత్తీస్ గఢ్‌లోని అబూజ్‌మడ్‌ను బేస్ క్యాంపుగా మార్చుకొని సాయుధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అబూజ్ మడ్ అడవుల్లోకి ప్రభుత్వం వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం అట్టుడుకుతోంది. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సరిహద్దుల్లో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో కనీసం 27మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి ఉన్నారు. ఆయన తలపై కోటి రూపాయల నజరానా ఉంది. నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్‌ఒడిశాకు చెందిన సంయుక్త బలగాలు గరియాబంద్ జిల్లా పరిధిలోని కులహాదీ ఘాట్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సంయుక్త బృందాలు ఈ 30, సిఆర్‌పిఎఫ్, కోబ్రా 25 బెటాలియన్‌కు చెందిన జవాన్లు, సిఆర్‌పిఎఫ్ 65, 201 బెటాలియన్‌తో పాటు ఎస్‌ఓజి నువ్వా పాడ బృందం సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య అడపదడపా కాల్పులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సమయంలో ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్‌తో పాటు పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మావోయిస్టు సంస్థ అధిపతి, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ ఎన్‌కౌంటర్‌తో నక్సలిజానికి మరో గట్టి దెబ్బ తగిలిందని, నక్సల్స్ రహిత భారత్ నిర్మాణంలో భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సిఆర్‌పిఎఫ్, ఎస్‌ఒజి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఒడిశా – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్‌లో 27 మంది నక్సలైట్లను మట్టుబెట్టారని అన్నారు. నక్సల్స్ రహిత భారతదేశం కోసం మన సంకల్పం, మన భద్రతా దళాల ఉమ్మడి ప్రయత్నాలతో నక్సలిజం తుదిశ్వాస విడిచిందంటూ తన వ్యాఖ్యానించారు. 2026 మార్చికల్లా ఛత్తీస్‌గఢ్ నక్సల్స్ రహిత రాష్ట్రం కాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ అన్నారు. పోలీసులు, సీఆర్ పీఎఫ్ జవాన్ల సాహసం వల్లనే ఇది సాధ్యమవుతోందని చెబుతూ వారికి శాల్యూల్ అన్నారు. నిరుడు వివిధ ఎన్ కౌంటర్లలో దాదాపు 219 మంది నక్సల్స్ హతమయ్యారు. ఇకపోతే ఇండియాలో మావోయిస్టు పార్టీ 'నూతన ప్రజాస్వామిక విప్లవ' లక్ష్యాన్ని చేరుకోగలదన్న ఆశలు ఎప్పుడో అడుగంటాయి. అందుకు తగిన వాతావరణం కూడా లేకుండా పోయింది. ప్రజలంతా సొంతంగా భూమికోసం, భుక్తి కోసం పోరాడుతున్నారు. వారికి అండగా మావోయిస్టులు ఎక్కడా కానరావడం లేదు. తాజా పరిస్థితుల్లో ఉనికి అన్నది మావోయిస్టులకు ఒక సవాల్ అని చెప్పక తప్పదు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుందన్న నినాదానికి కాలం చెల్లింది. విప్లవ యుద్ధం అనేది ప్రజలను సమీకరించడం ద్వారా, వారిపై ఆధారపడటం ద్వారా మాత్రమే సాధించగలం. అయితే ఈ దేశంలో మావోయిస్టు పార్టీ చేస్తున్న పోరాటాల్లో ప్రజల భాగస్వామ్యం లేకుండా పోయింది. ప్రజలతో సంబంధం లేకుండా చేస్తున్న పోరాటాలకు కాలం లేదన్న విషయం బలపడిపోయింది. చెల్లదని కూడా తేలిపోయింది. మావోయిస్టులు బాగా బలపడ్డ సందర్భాల్లో ప్రభుత్వాలు ఇంత శక్తిమంతంగా లేవు. అలాగే ప్రజలు కూడా బలంగా మావోయిస్టుల వెంట నడిచారు. మేధావులు, పత్రికలు కూడా అండగా నిలిచాయి. ఏ విప్లవమైనా ప్రారంభించే ముందు పరిస్థితులను సంపూర్ణంగా అధ్యయనం చేసి అంచనా వేయాలని కూడా మార్క్స్, ఎంగెల్స్ చెప్పారు. అలాంటి అంచనాల్లోనూ మావోయిస్టు పార్టీ విఫలమైందన్న భావన కలుగుతోంది. ప్రపంచంలో సోషలిస్టు శిబిరాలు కూలిపోయాక, పెట్టుబడిదారీ వ్యవస్థ, స్వేచ్ఛా వాణిజ్యం వర్ధిల్లుతున్నవి. ఈ దశలో భారతదేశంలో విప్లవం విజయవంతం కావడంపై అనుమానాలు సహజం. విప్లవం పతాక స్థాయికి చేరడానికి భారత్ చాలా దూరంలో ఉన్నది. విప్లవకారులు అత్యుత్సాహంతో కేవలం సాయుధ పోరాటాన్ని మాత్రమే ఆశ్రయించారన్న విమర్శలున్నవి. ప్రజలకు దూరంగా చేసే పోరాటం ఎప్పటికీ నిలబడదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను దూరం పెట్టిన రాజకీయ పార్టీలే మట్టి కరుస్తున్నాయి.

## ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షాకు ఘన స్వాగతం

**స్వాగతం పలికిన సిఎం యోగి తదితరులు**

**కుంభమేళాలలో స్నానమాచరించిన అమిత్ షా**

ప్రయాగ్‌రాజ్ :

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. పుణ్యస్నానం కోసం ప్రత్యేక విమానంలో ప్రయాగ్‌రాజ్ చేరుకున్న అమిత్ షాకు సిఎంయోగి ఆదిత్యనాథ్, ఆయన మంత్రివర్గ సహచరులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బిజెపి నేతలు కూడా అమిత్ షాను స్వాగతించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తున్నారు.

# మావోయిస్టుల నిర్మూలనలో కేంద్రం పైచేయి

**పూర్తిగా తుడిచిపెట్టే లక్ష్యంతా పనిచేస్తున్న బలగాలు**

**ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో మావోలకు తప్పని తిప్పలు**

న్యూఢిల్లీ :

**దేశంలో అశాంతికి కారణమని చెబుతున్న మావోయిస్టుల అంశాన్ని పరిష్కరించడం అంటే వాళ్ళను నిర్మూలించడమేనని ప్రధాని మోడీ, అమిత్ షా చాలా కాలంగా భావిస్తున్నారు. అందుకే నక్సల్స్ నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అడువులను జల్లెడ పట్టిస్తున్నారు. అర్బన్ నక్సలైట్లుగా గుర్తించిన వారిని సైతం అంతమొందిస్తున్నారు. కేసులతో వేధిస్తున్నారు. నక్సల్స్‌కు ప్రజాదరణ లేకుండా చేయడం, వారిని మట్టు పెట్టడం అన్న లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది. సమస్యఎంతటి తీవ్రమైనదైనా, దాన్ని సరిగా అర్థం చేసుకోకపోతే అది మరింత జటిలం కావచ్చు.**

సాయుధ దళాలు అడవుల్లోకి బాగా లోపలికి చొచ్చుకుపోగలుగుతున్నవి. ప్రభుత్వ సాయుధ బలగాలకు నక్సలైట్లకు మధ్య దూరం నానాటికీ తగ్గిపోతోంది. మావోయిస్టుల ప్రధాన స్థావరాలకు సమీపంలో బలగాలు చేరిపోతున్నాయి. అందుకు ప్రజల మద్దతు కూడా దక్కుతోంది. కారణమేమంటే ఇన్‌ఫార్మర్ల పేరుతో మావోయస్టులు అమాయక గిరిజనలను అంతమొందిస్తున్నారు. ఇది వారికి మింగుడు పడడం లేదు. ఇంతకాలం దుర్భేద్యమనుకున్న ప్రాంతాలన్నీ సైనిక బలగాలు స్వాధీనపరచుకుంటున్నాయి. అమిత్ షా అన్నట్లుగా మావోస్ట్ పార్టీ కావచ్చు..వారి ఉద్యమం కావచ్చు...'అంతిమ ఘడియల్లో' ఉన్నట్టు చెప్పుకోక తప్పదు. బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఆదివాసులు, పేదప్రజలు, దళితులే మావోయిస్టులకు సానుభూతిపరులుగా ఉన్నారు. చాలా సందర్భాలలో ఆయా సానుభూతి పరులు సైతం ఎన్‌కౌంటర్లలో బలవుతున్నారు. మావోయిస్టుల ఏరివేత పేరిట భద్రతా దళాల అణచివేత చర్యలపై పౌర సమాజంలో పెద్దగా ఆందోళన వ్యక్తం కావడం లేదు. నిజానికి ప్రజల సమస్యలను ఎత్తుకున్న సమయంలో పీపుల్స్ వార్‌కు ప్రజల అండదండలు లభించాయి. రిక్రూట్‌మెంట్ దక్కింది. వారి పోరాటలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలు అండగా నిలిచారు. కాలక్రమంలో వారు దూరం కావడంతో మావోయిస్టుల ఉనికి కూడా కోల్పోతూ వస్తున్నారు. అందుకే దండకారణ్యంలో రక్తపుటేరులు పారుతున్నాయి. కాల్పుల మోతలతో బస్తర్ అడవులు మార్మోగుతున్నాయి. అబూజ్ మఢ్ కేంద్రంగా రెండు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మావోయిస్టులను భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లలో చావుదెబ్బ తీస్తున్నాయి. గత ఏడాదిగా జరుగుతున్న ఎదురుకాల్పుల ఘటనల్లో ఇప్పటివరకు మూడు వందలకు పైగా మావోయిస్టులు హతమైనట్లు పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంనుంచీ గత ఇరవై రోజుల్లోనే మూడు ఎన్‌కౌంటర్లలో 44 మందికి పైగా మావోయిస్టులు అసువులు బాశారంటే పోలీసులు ఎంతలా పైచేయి సాధించారో అర్థం చేసుకోవచ్చు. దండకారణ్యాన్ని చుట్టుముట్టి కాల్పులకు పాల్పడుతున్న సాయుధ బలగాలకు వెరచి గత ఏడాది కాలంలో సుమారు 850 మంది మావోయిస్టులు లొంగిపోగా, పోలీసులు మరో 400 మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా 'ఆపరేషన్ కగార్' పేరిట సాగిస్తున్న ముప్పేట దాడికి సాంకేతిక పరిజ్ఞానమూ తన వంతు సహకారం అందిస్తూండటంతో మావోయిస్టులు మూల్యం చెల్లించుకోక తప్పడం లేదు. కాకులు దూరని కారడవిలో 650కి పైగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని, భద్రతా బలగాలు గాలింపు జరుపుతున్నాయి. మావోయిస్టుల జాడ తెలియగానే విరుచుకుపడి మట్టుబెడుతున్నాయి. అబూజ్ మఢ్ అడవుల్లో మావోయిస్టుల జాడ పసిగట్టడంలో జిల్లా రిజర్వ్ గ్రూపు (డిఆర్‌జి)లదే కీలకపాత్ర. ముల్లును ముల్లుతోనే వెలికి తీయాలన్న ఉద్దేశంతో.. లొంగిపోయిన నక్సలైట్లను ఉపయోగించుకుని, మావోయిస్టుల జాడ కనిపెట్టేందుకు ఏర్పాటు చేసిందే ఈ డిఆర్‌జి. దట్టమైన అడవిలో ఏది ఎక్కడుందో డిఆర్‌జిలకు కొట్టినపిండి కావడంతో గాలింపు చర్యలలో వారినే ముందుభాగంలో ఉంచుతున్నారు. ఇప్పటివరకూ జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో డిఆర్‌జిల సహకారం వల్లనే పోలీసులు పైచేయి సాధించారంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు నక్సలిజం అనేక రాష్ట్రాల్లో ఊడలూనుకుని, ప్రభుత్వాలను గడగడలాడిరచిన మాట వాస్తవం. నక్సలైట్లు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, పోలీసులపైన, ఇన్ఫార్మర్లపైన మెరుపుదాడులు జరిపి మట్టుబెడుతూ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. నక్సలైట్ల తుపాకులకు ఎందరో ప్రజాప్రతినిధులు బలైన సంఘటనలు కోకొల్లలు. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సైతం సాయుధ పోరాట దాడులతో విలవిల్లాడిరది. కారణాలేమైతేనేం, ఉభయ తెలుగురాష్ట్రాల్లో నక్సలైట్ల జోరు తగ్గి, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలకు విస్తరించింది. అడపాదడపా భద్రతాదళాలపై గెరిల్లా దాడులు చేస్తూ, మావోయిస్టులు ఉనికిని చాటుకుంటున్నారు. కేంద్రంలో మూడో దఫా అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం మావోయిస్టులను తుడిచిపెట్టేందుకు కంకణం కట్టుకున్నట్లు ఛత్తీస్‌గఢ్ అడవుల్లో చోటు చేసుకుంటున్న వరుస ఎన్‌కౌంటర్లను బట్టి తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి నెలలోగా మావోయిస్టులనుంచి ఛత్తీస్‌గఢ్‌కు విముక్తి కల్పిస్తామంటూ కేంద్ర హోం మంత్రి చేస్తున్న ప్రకటనలను కూడా ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. తెలంగాణతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కమ్యూనిస్టులు గతంలో సాయుధ పోరాటం చేశారు. వారు ప్రజల్లో ఉంటూ పోరాడారు. కాలక్రమంలో రాజకీయం మారింది. కమ్యూనిస్టులు కూడా మెల్లగా అంతమవుతున్నారు. సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా ప్రజలు బతుకుదెరువు కోసం దేశాన్ని దాటేస్తున్నారు.


## 78 స్వాతంత్ర్య భారతంలో ఇంకా కనీస వసతులు కరువు

**మారుమూల గ్రామాల్లో తాగునీటికి అవస్థలు**

న్యూఢిల్లీ :

మన దేశానికి స్వాతంత్య్రం వచ్చి సుమారుగా 78 ఏళ్ల పూర్తయ్యింది. ఈ ఎనిమిది దశాబ్దాల్లో దేశంలో ఎంతో అభివృద్ధి జరిగింది. దాదాపు అన్ని రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. అయితే వివిధ రాష్ట్రాల్లోని కొన్ని మారుమూల గ్రామాలకు మాత్రం ఇంకా అన్ని రకాల అభివృద్ధి ఫలాలు అందలేదు. ఇప్పటికీ సరైన రవాణా సౌకర్యం, తాగునీటి వసతి లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన చిల్కపల్లి గ్రామం కూడా ఆ కోవకు చెందినదే. చిల్కపల్లి గ్రామానికి రవాణా, తాగునీటి సంగతి దేవుడెరుగు.. ఇప్పటిదాకా కనీసం విద్యుత్ సౌకర్యం కూడా లేదు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన 78 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఆ గ్రామం విద్యుత్ వెలుగులకు నోచుకున్నది. బీజాపూర్ జిల్లా కలెక్టర్ సంబిట్ మిశ్రా ఈ నెల 23న చిల్కపల్లి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. దాంతో చిల్కపల్లి గ్రామ ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. చాన్నాళ్ల తర్వాత తమ ఇళ్లలో విద్యుత్ వెలుగులను చూసుకుని సరికొత్త అనుభూతి చెందుతున్నారు. జనవరి 23 నుంచి చిల్కపల్లి గ్రామానికి విద్యుత్ వెలుగులు మొదలయ్యాయని సంబిట్ మిశ్రా చెప్పారు. నియాద్ నెల్నార్ పథకం కింద ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం కింద విద్యుత్ సౌకర్యం పొందిన ఆరో గ్రామం చిల్కపల్లి అని మిశ్రా వెల్లడించారు.

# 'పంజాబ్ కేసరి' లాలా లాజపతిరాయ్



**జనవరి 28 లాలా లాజపతిరాయ్ జయంతి :**

**ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యానికి కారణం స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం. ఈ పోరాటంలో అతివాదుల పాత్ర చెప్పనలవికానిది. అతివాదుల ఉద్యమానికి ఊపిరిపోయడానికి వారి ప్రాణాలనే బలి పెట్టిన వారిలో "లాల్ బాల్ పాల్" త్రయం పాత్ర కీలకం. వీరిలో లాలా లజపతి రాయ్ జన్మదినం జనవరి 28. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు స్మరించుకోవడమే ఆయనకు మన మిచ్చే ఘననివాళి !**

తూటాల్లాంటి ఆయన సందేశం:

" మీ మీద మీ సామర్థ్యం మీద నమ్మకం ఉంచండి. సమాజంలో మార్పు తెచ్చే సత్తా మీలో ఉంది . అన్యాయాన్ని నిర్భయంగా ప్రశ్నించండి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ సంక్షేమం కోసం పాటుపడండి. " "నాపై గురిపెట్టిన ప్రతి దెబ్బ బ్రిటీష్ సామ్రాజ్యవాద శవపేటికలో మేకు. నేను అలాగే ఉంటానో లేదో నాకు తెలియదు, కానీ మీరు చింతించకండి. నా తర్వాత నా ఆత్మ స్వేచ్ఛ కోసం మరిన్ని త్యాగాలు చేయమని మిమ్మల్ని ప్రోత్సహిస్తూనే ఉంటుంది". అని పోరాటాల్లో పాల్గొన్న వారికి ఆయనిచ్చే సందేశం ఎందరినో ప్రేరేపించి పోరాటంలో పాల్గొనేలా చేసింది. ఆయన ఆదర్శం భారతీయ జాతీయవాదం. దీని కోసం పనిచేశారు, బాధపడ్డారు, చివరికి తన జీవితాన్ని అర్పించారు. జాతీయవాద భావానికి తనదైన ముద్రను, కొత్త అర్థాన్ని, జాతీయోద్యమానికి కొత్త మలుపు ఇచ్చారు. "దేశభక్తి" అంటే స్వేచ్ఛ, న్యాయం పట్ల అపారమైన ప్రేమ, ఆత్మగౌరవం కలిగి ఉండడమే అని చెప్పారు.

పాఠశాల స్థాయిలోనే నాయకుడు:

లాలా లజపతిరాయ్ పంజాబ్ లోని 'ధుడికే' గ్రామంలో రాధా కిషన్, గులాబ్ దేవి దంపతులకు 1865 జనవరి 28న జన్మించారు. తండ్రి నుండి కర్తవ్యం, బాధ్యత, నిర్మోహమాటత, నిజాయితీ, త్యాగాలు, స్వాతంత్ర్య స్ఫూర్తి తన తల్లి నుండి దానం, విశాల హృదయం, సున్నితత్వం, భక్తి వంటి సుగుణాలను వారసత్వంగా పొందారు.1880 ప్రారంభంలో లుధియానాలోని మిషన్ చదువుతున్నప్పుడు ఆరోగ్యం సహకరించ పోయినప్పటికీ పాఠశాల స్థాయి నుంచే చదవడం, రాయడం, మాట్లాడటంపై మక్కువ పెంచుకోవడమే గాక ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ పై ఆసక్తి చూపిస్తూ నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్నారు.

గొప్ప వాగ్ధాటి కలిగిన వారు:

1886లో హిసార్‌కు వెళ్లి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. చురామణితో కలిసి హిసార్ బార్ కౌన్సిల్ వ్యవస్థాపక సభ్యుడు అయ్యారు. ఆర్యసమాజ్ హిసార్ జిల్లా శాఖను కూడా స్థాపించారు స్వాతంత్ర్యం పొందడానికి భారతదేశ రాజకీయ విధానాన్ని రూపొందించడానికి జర్నలిజంను అభ్యసించారు. ది ట్రిబ్యూన్‌తో సహా అనేక వార్తాపత్రికలకు రెగ్యులర్ కంట్రిబ్యూటర్. 1886లో లాహోర్‌లోని జాతీయవాద దయానంద ఆంగ్లో–వేద పాఠశాలను స్థాపించడానికి మహాత్మా హంసరాజ్‌కి సహాయం చేశారు. 1905 లో భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ దేశంపై ఆయనలో ఉన్న అంకితమైన చిత్తశుద్ధి, నిస్వార్థ కార్యకర్తను గుర్తించి, భారత ప్రజల రాజకీయ సమస్యలను బ్రిటిష్ ప్రజల ముందు ఉంచే ఉద్దేశ్యంతో ప్రతినిధులలో ఒకరిగా ఎంపిక చేసింది. గోపాల కృష్ణ గోఖలేతో కలిసి ఇంగ్లాండులోని వివిధ ప్రాంతాలలో రాజకీయ ప్రచారాన్ని నిర్వహించి భారతదేశం శ్రమిస్తున్న సహనం లేని బ్యూరోక్రాటిక్ ప్రభుత్వ దురాచారాలను బ్రిటిషర్ల దృష్టికి తీసుకువచ్చారు. గొప్ప వాక్చాతుర్యంతో వాస్తవాలు, గణాంకాలతో 'సగం ఆకలితో అలమటిస్తున్న, సగం చనిపోతున్న భారత ప్రజల' లక్ష్యాన్ని సమర్థించారు. ఆయన మాటలు 'ఆంగ్లేయుల'పై విపరీతమైన ముద్ర వేశాయి. ఆ తర్వాత అమెరికాకు కూడా వెళ్లి అక్కడ అనేక విద్యా సంస్థల పనితీరును స్వయంగా చూశారు.

పంజాబ్ కేసరి:

స్వదేశీ ఉద్యమం ఊపందుకోవడంతో రాయ్ తన హృదయాన్ని, ఆత్మను అందులో ఉంచి స్వదేశీ సందేశాన్ని బోధించారు. పంజాబ్ ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందారు. ఇది అప్పటి బ్యూరోక్రసీకి కోపం తెప్పించింది. బ్రిటిష్, ఆంగ్లో ఇండియన్ ప్రెస్ చేత 'విప్లవకారుడు'గా పరిగణించబడ్డారు. పంజాబ్ వలస చట్టం, నీటిపారుదల రేట్లు పెంపుదలని వ్యతిరేకించాడు. ప్రభుత్వ దుర్మార్గాలను బయటపెట్టిన వార్తాపత్రిక 'పంజాబీ' పై విచారణ, పంజాబీల మనోభావాలను రేకెత్తించింది. ప్రభుత్వం ఎంతగానో భయపడి 1907 మే 9న లాలా లజపతిరాయ్‌ని అరెస్టు చేసి మాండలే కోటలో ఉంచింది.

విదేశీ యానం:

బ్రిటీష్ ప్రభుత్వం విదేశాలలో మన జాతీయవాద ఉద్యమానికి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు చేస్తున్నందున, ఏప్రిల్ 1914లో దేశ స్వాతంత్ర్యం కోసం తనను తాను అంకితం చేసుకోవడానికి న్యాయవాద వృత్తిని విడిచిపెట్టి ఇంగ్లండ్‌కు వెళ్లారు. అమెరికాలో కూడా చురుగ్గా ఉన్న బ్రిటీష్ ఏజెంట్లు చేపట్టిన ప్రచారాన్ని అతను ప్రతిఘటించడం ప్రారంభించారు.

సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీ:

1920 కలకత్తా ప్రత్యేక సెషన్‌లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1921లో లాభాపేక్షలేని సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీ అనే సంక్షేమ సంస్థను స్థాపించారు. కుల వ్యవస్థ, స్త్రీల స్థానం, అంటరానితనంతో హిందూ సమాజం తన స్వంత పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కులం లేదా లింగంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వేదాలను చదవడానికి, నేర్చుకోవడానికి అనుమతించాలని విశ్వసించారు.

1920 సెప్టెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకుంది. జలియన్ వాలాబాగ్ దుర్ఘటన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వంతో సహాయ నిరాకరణ తీర్మానాన్ని ఆయన నాయకత్వంలోనే కాంగ్రెస్ ఆమోదించింది. 1921లో అరెస్టయి ఏడాది జైలు శిక్ష అనుభవించారు. 1926 జనవరిలో పండిట్ మోతీలాల్ నెహ్రూ ప్రోద్బలంతో లాలా లజపతిరాయ్ స్వరాజ్ పార్టీలో చేరి దాని ఉపనేతగా ఎన్నికయ్యారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి:

లాల్ బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త, రచయిత, పాత్రికేయుడు, వక్త. శక్తివంతమైన సంఘ సేవకుడు. చాలా ఉదారమైన పరోపకారి. ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే వ్యక్తి. 1896, 1899-1900, 1907-08 లో కరువులు,1905లో కాంగ్రాలో సంభవించిన భూకంపం సమయంలో ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను విముక్తం చేయడంలో దేశ ప్రజలకు సేవ చేయడంలో ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా అలుపెరగని సేవచేసారు. లాలాజీ సెంట్రల్ హోమ్, సెంట్రల్ స్కూల్ నిర్మాణం కోసం లాహోర్ లో పెద్ద స్థలాన్ని కొనుగోలు చేశారు. 1908లో లాలాజీ సమీకరించిన కరువు నిధిలో కొంత భాగాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉపయోగించారు. కొన్ని ప్రాథమిక పాఠశాలలను కూడా ఈ నిధి నుండి వారి ప్రయోజనం కోసం నిర్వహించారు. ఒక సామాజిక కార్యకర్తగా అస్పృశ్యత, స్త్రీల అభ్యున్నతికి సంబంధించి గొప్ప సామాజిక, ఆర్థిక సిద్ధాంతకర్త. కరవు సహాయక నిర్వాహకుడిగా, కార్మికుడిగా ఆయన పోరాట పటిమ దాదాపు ప్రతి కార్యకలాపంలోనూ తన ప్రభావాన్ని చూపింది. నిరుపేద పిల్లల కోసం అనాథాశ్రమాలు ఏర్పాటు చేసిన ఆయన పథకం అధికారుల నుంచి కూడా ప్రశంసలు, గుర్తింపు పొందింది. ఈ విషయంలో లాలాజీ తన సమకాలీకులందరి కంటే సంఘ సంస్కర్తగా ఉన్నత పీఠంపై నిలబడ్డారు.

సంఘసంస్కర్త:

ఒక సంఘసంస్కర్తగా ఆయన అంటరానితనం నిర్మూలనకు కృషి చేసే దశలో ఆర్యసమాజ్ ప్రారంభించిన ఉద్యమానికి బలమైన మద్దతు ఇచ్చారు. మహాత్మాగాంధీ హరిజన సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ రంగంలో తన పనిని ప్రారంభించినప్పుడు, సమస్యను మరింత మెరుగ్గా ఎత్తిచూపడంతో ఆయన ఈ సంస్థలో పనిచేయడం ప్రారంభించారు. ప్రపంచంలోని ఇతర ముఖ్యమైన ఉద్యమాల మాదిరిగానే ఈ సంఘసంస్కరణ కూడా జాతీయ ఆమోదం పొందడానికి గొప్ప పోరాటం చేయాల్సి ఉందని ఆయన ప్రకటించారు.

రచయితగా:

రచయితగా కలం పట్టి విభిన్న అంశాలపై రచనలు చేసి.తన సమకాలీనులలో గొప్ప ముద్రను సృష్టించారు.1895 నుండి 1900 కాలంలో మజ్జినీ, గరీబాల్డి, శివాజీ, స్వామి దయానంద్ జీవిత చరిత్ర పుస్తకాలు రాశారు.

మరణం:

సైమన్ కమిషన్ 30 అక్టోబర్, 1928న లాహోర్‌ను సందర్శించినప్పుడు, దానికి వ్యతిరేకంగా నిరసనగా లజపత్ రాయ్ అహింసాయుతమైన మార్చ్‌కి నాయకత్వం వహించారు. పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ స్కాట్ నిరసనకారులపై లాఠీ ఛార్జ్ చేయించడమే కాకుండా రాయ్‌పై వ్యక్తిగతంగా దాడి చేశాడు. తన గాయాల నుండి పూర్తిగా కోలుకోలేక 17 నవంబర్ 1928 న మరణించారు.

**- జనక మోహన రావు దుంగ**
**ఫోన్ : 8247045230**

# జాతీయ ప్రధాన కార్యదర్శిగా తప్పుకుంటా

- పార్టీలో కొత్తవారికి ఎక్కువ అవకాశాలు ఇస్తాం
- దావోస్‌లో పెట్టుబడుల కోసం కృషి చేశాం
- రెడ్‌బుక్ ప్రకారం చర్యలు తప్పవన్న లోకేశ్




**విశాఖపట్టణం, జనవరి27 (నినాదం న్యూస్) :** ఇకపై పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి పదవి తీసుకోనని, పార్టీకోసం పనిచేస్తానని మంత్రి లోకేశ్ అన్నారు. తనతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పదవి తీసుకోరని అన్నారు. పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. సాక్షిపై పరువు నష్టం కేసులో విశాఖ కోర్టుకు ఆయన హాజరయ్యారు. కేసు విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. కోర్టుకు హాజరైన అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. 2019లో సాక్షి పత్రిక తనపై అసత్య ఆరోపణలు చేసిందని మంత్రి నారా లోకేశ్తెలిపారు. అప్పుడే వారికి లీగల్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్నాను.. ఇది నాలుగో వాయిదా. నిజం నా వైపు ఉంది.. ఎన్ని సార్లయినా వస్తాను. ఆలస్యమైనా నిజం గెలుస్తుంది. ఈరోజు కూడా మంత్రి హోదాలో నేను వచ్చినప్పుడు పార్టీ ఆఫీసులో బస్సులో పడుకొని సొంత భోజనం తిన్నాను. ప్రభుత్వం నుంచి ఒక్క వాటర్ బాటిల్ కూడా తీసుకోలేదు. వచ్చిన వాహనం కూడా నాదే. సొంత డబ్బుతో డీజిల్ కొట్టించుకున్నా. ఎక్కడా ప్రభుత్వంపై ఆధారపడకూడదని నా తల్లి భువనేశ్వరి చిన్నప్పటి నుంచి నేర్పించారు. సీఎం చంద్రబాబు నాకు ఏ బాధ్యత ఇచ్చినా అహర్నిశలు కష్టపడతా. నావల్ల పార్టీకి ఏనాడూ చెడ్డపేరు రాకుండా చూసుకుంటా. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటాం. తల్లి, చెల్లినే నమ్మని జగన్.. ఎవరినీ నమ్మరు. డబ్బు కోసం ఆయన పార్టీనే అమ్మేసే రకం. ఇవన్నీ చూసే ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. మా పార్టీని, కార్యకర్తలను విజయసాయిరెడ్డి ఇబ్బంది పెట్టారు. అలాంటి వ్యక్తి తెదేపాలోకి వస్తానంటే ఎందుకు తీసుకుంటాం? విశాఖలో విజయసాయి చేసిన అక్రమాలపై విచారణ జరుగుతోంది. రెడ్‌బుక్ గురించి నేను చెప్పిన విషయం చాలా స్పష్టం. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయి' అని లోకేశ్ అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ టీమ్ దావోస్ పర్యటనపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్న వేళ.. మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏడు నెలలలో ఆరు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చామని స్పష్టం చేశారు.. ఇక, 2019లో బ్లూ మీడియా నాపై అసత్య కథనం ప్రచురించింది. తప్పుడు కథనంపై సమాధానం చెప్పాలని అప్పుడే నేను లీగల్ నోటీసు జారీ చేశాను అన్నారు.. మరోవైపు.. తన పాదయాత్రకు రెండేళ్లు అయిన సందర్భంగా.. రాజకీయాలలో పాదయాత్ర ఎంబీఏ లాంటిది అని పేర్కొన్నారు.. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటు వస్తున్నాము. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు పై విచారణ జరుగుతుంది. విశాఖలో జరిగిన అక్రమాలపై కూడా విచారణ సాగుతోంది.. అన్ని వ్యవహారాలపై విచారణ ఒకేసారి జరిగితే ఉన్న పోలీసులు సరిపోరు. క్రమంగా అన్నింటిపై విచారణ జరుగుతుందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1997 నుంచి దావోస్ కి వెళ్తున్నారని గుర్తుచేసిన ఆయన.. గత ప్రభుత్వంలో ఒప్పందాలు జరిగితే ఎందుకు పరిశ్రమలు స్థాపించలేకపోయారని నిలదీశారు.. మహారాష్ట్రకు ఎక్కువ పెట్టుబడుల రావడానికి కారణం ఒకే ప్రభుత్వం కొనసాగడంగా పేర్కొన్న ఆయన.. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు పెట్టిన సంస్థల ప్రతినిధులను గతంలో జగన్మోహన్ రెడ్డి కలవలేదని దుయ్యబట్టారు.. గుజరాత్ లో 5వ సారి బీజేపీ ప్రభుత్వం రావడం వలన అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు..మన రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు అభివృద్ధిని పరుగులు పెట్టించాం.. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి గెలవాల్సి ఉందన్నారు. చంద్రబాబు పై మాకు నమ్మకం ఉంది.. కానీ, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవలేరు అని హామీ ఇవ్వగలరా? అని దావోస్ ప్రతినిధులు అడుగుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి. పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి తీసుకురావడానికి చాలా కష్టపడుతున్నాం అన్నారు.. మరోవైపు.. రోజాపై సెటైర్లు వేసిన లోకేష్.. అసలు రోజా కు దావోస్ కు జ్యూరిచ్ కు తేడా తెలియదు అని ఎద్దేవా చేశారు.. రెడ్ బుక్ కోసం ఎందుకు వైసీపీ నాయకులు భయపడుతున్నారని ప్రశ్నించారు..

## రూ.67 వేల కోట్లు అప్పులతో

# దివాళా తీయించారు

- అప్పులు చేసి దుబారా చేసిన జగన్ ప్రభుత్వం
- అప్పులకు వడ్డీకట్టలేని దుస్థితిలో ఆర్థిక పరిస్థితి
- ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే పన్నుల భారం తప్పదు
- నీతి ఆయోగ్ నివేదికపై మీడియా సమావేశంలో చంద్రబాబు



**అమరావతి,జనవరి27 (నినాదం న్యూస్) :** గత ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కట్టలేని దుస్థితిలో ప్రస్తుతం రాష్ట్రం ఉందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వల్లే సంపద పెరుగుతుంది. అలాగని అప్పులు చేసి.. పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయి. అప్పులు తిరిగి తీర్చే శక్తి మనకు ఉందో లేదో చూడాలి. అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి మన రాష్ట్రానికి లేదు. అందుకే గత ప్రభుత్వం.. ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది. గత ఐదేళ్లలో వచ్చిన డబ్బును ఏం చేశారో తెలియడం లేదు. తెచ్చిన అప్పులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడితే ఆదాయం పెరగదు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కూడా ప్రస్తుతం కష్టంగా ఉందని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుం దన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్-2025 నివేదికపైనా సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. '202223 ఆర్థిక సంవత్సరంలో రూ.67 వేల కోట్లు అప్పులు తెచ్చారు. కానీ, ఆ రుణాలను కనీస స్థాయిలో కూడా అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగించలేదు. వచ్చిన డబ్బులతో వైకాపా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేసింది. రాష్ట్ర ఆదాయం కూడా 17.1 శాతం నుంచి 9.8 శాతానికి తగ్గిపోయింది. అప్పులు 16.5 శాతం మేర పెరిగాయి. వడ్డీ కట్టే మొత్తం కూడా 15శాతం పెరిగింది. ఇవి కాకుండా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ కూడా పెద్ద మొత్తంలో జరిగాయి. వైకాపా హయాంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తేవడం, మూల ధన వ్యయం లేకపోవడం, పన్నులు పెంచడం లాంటి వివిధ అంశాల వల్ల ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని వివరించారు. 'ఆరోగ్యంపై మనం ఎప్పుడూ దృష్టి పెడతాం. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా చేయగలం. అనారోగ్యంతో ఉంటే ఇంట్లో అందరికీ ఇబ్బందులు వస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే అభివృద్ధి పనులు సరిగా చేయలేం. ఇదే కొనసాగితే చివరికి బాధపడేది ప్రజలే. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలి. అభివృద్ధి పనులపై నిధులు ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కూడా ప్రస్తుతం కష్టంగా ఉంది' అని చంద్రబాబు అన్నారు. 2022-23లో రూ.7,244 కోట్లు మూలధన వ్యయం చేశారు. ఒక్క జలవనరు ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2014-19తో పోలిస్తే గత ఐదేళ్లలో మూల ధన వ్యయం 60శాతం మేర తగ్గిపోయింది. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ 18వ ర్యాంకులో ఉంది. వృద్ధి రేటు లేకపోవడం వల్ల రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల మేర నష్టపోయింది. ఏటా రూ.76 వేల కోట్ల ఆదాయం పోయింది. అందుకే రాష్ట్రానికి వృద్ధి రేటు అనేది చాలా ముఖ్యమని మా ప్రభుత్వం పదే పదే ప్రస్తావిస్తోంది. తలసరి ఆదాయంలో కూడా పొరుగు రాష్ట్రాలతో పోల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజల కొనుగోలు స్థితి కూడా తగ్గిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సామాజిక విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు కూడా విడుదల చేశాం. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల్లో భాగంగా 15శాతం వృద్ధి రేటు కోసం ప్రణాళికలు వేస్తున్నాం. తద్వారా 2047 నాటికి తలసరి ఆదాయం రూ.58,14,916 కు చేరుతుంది. సూపర్ సిక్స్‌లో ఎన్టీఆర్ భరోసాలో భాగంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. దీపం 2.0 పథకంలో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఇసుక, మద్యం, క్లీన్ ఎనర్జీ, ఎమ్ఎస్ఎమ్ఈ లాంటి కొత్త విధానాలు తీసుకువచ్చాం. రూ.8,258 కోట్ల మేర బిల్లులు క్లియర్ చేశాం. రూ.9015 కోట్ల మేర కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇచ్చి 76 పథకాలు రివైవ్ చేశాం అని అన్నారు. ఇప్పటి వరకు రూ.6,33,568 కోట్ల మేర పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 4.10 లక్షల ఉద్యోగాలు వస్తాయి. మేం ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగింది. రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. మేము చెప్పిందే ఇప్పుడు నీతి ఆయోగ్ ధృవీకరించిం ది. వృద్ధిరేటు సాధిస్తే ఆదాయం పెరిగి, అప్పులు తగ్గించుకునే పరిస్థితి వస్తుంది. ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకొచ్చారు. అందుకే డెబ్ట్ రీ షెడ్యూల్‌కి వెళ్తున్నాం. ఆర్థిక రంగంలో సుస్థిరత వస్తేనే రాష్ట్రం గాడిన పడుతుంది. వైకాపా హయాంలో తలసరి ఆదాయం పెరగలేదు. కానీ, తలసరి అప్పు పెరిగింది. గాడిన పెట్టడానికి కొంచెం ఆలస్యం అవుతోంది. ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతోపాటు మెరుగైన పాలన అందిస్తాం' అని చంద్రబాబు అన్నారు.

# పీఎం సూర్యఘర్ ద్వారా 1లక్ష 10 వేల మందికి రుణాల

- ఇంధన రంగంలో స్వయం సమృద్ధిలో బ్యాకర్ల భాగస్వామ్యం అవసరం..
- సమష్టి భాగస్వామ్యంతో సౌరశక్తి వినియోగంలో అగ్రగామిగా నిలుపుదాం..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జనవరి27 (నినాదం న్యూస్) :** పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానెల్ కనెక్షలను ఏర్పాటు చేసేందుకు 1 లక్ష 10 వేల మంది లబ్దిదారులకు రుణాలను మంజూరు చేయాలన్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు బ్యాకర్లు కృషి చేయాలని, రుణాల మంజూరులో వెండర్స్ బ్యాంకర్స్ మధ్య సమన్వయం అవసరమని, సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించి ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో బ్యాకర్ల భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. సూర్యఘర్ పథకం కింద లబ్దిదారులకు రుణాలు మంజూరు పై సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో 2 లక్షల ఇళ్ళకు సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చి జిల్లాను అగ్ర గామిగా నిలపాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో 1లక్ష 10 వేల మంది లబ్దిదారులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ధారించామన్నారు. ఇప్పటివరకు 787 మంది లబ్దిదారులు రుణాల కొరకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. 651 మంది లబ్దిదారులు 10 శాతం బాగస్వామ్యాన్ని చెల్లించడం జరిగిందన్నారు. లబ్దిదారులు ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సూర్యఘర్ పథకం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాయన్నారు. లబ్దిదారులు రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల ప్రభుత్వ రాయితీతో ఇంటి కప్పుపై ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందన్నారు. ప్రభుత్వ రాయితీ మినహా మిగిలిన సొమ్మును బ్యాంకర్లు రుణంగా మంజూరు చేయవలసి ఉంటుందన్నారు. కేటాయించిన లక్ష్యాల సాదనలో వెండర్లకు బ్యాంకర్లకు మధ్య సమన్వయం అవసరమన్నారు. బ్యాంకర్లు కాలయాపన చేయకుండా స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలన్నారు. లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసిన నివేధికల వివరాలను ప్రతి రోజు సమర్పించాలని ఆయన అన్నారు. పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల కనెక్షన్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ఇప్పటివరకు దాదాపు 65 వేల మంది లబ్దిదారులు ప్యానెల్‌ను పొందేందుకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. సౌర శక్తి ద్వారా కాలుష్యం లేని పర్యావరణ హిత ఇంధనాన్ని పొందొవచ్చునని, ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు అవసరమైన రుణాలను తక్షణమే మంజూరు చేసి పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో ఎల్‌డియం కె. ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, కెడిసిసి బ్యాంక్ ఎజియం వాసవి కుమారి, బ్యాంక్ ఆఫ్ బరోడ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, కెనర బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకుల అధికారులు, సెవెన్ రేస్ నెట్ మ్యాటరింగ్, విజేత సోలార్ మార్కెటింగ్ ఎజెన్సీ, సూర్య పవర్ ట్రీ, ఆల్ఫా సోలార్ ఇంజనీర్స్, ధక్షిణ్ సోలార్ పవర్, శ్రీ లక్ష్మీ మారుతి ఇంజనీరింగ్, తదితర సోలార్ ప్యానెల్ పంపిణీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమంలో స్నానం చేసిన

# కేంద్ర మంత్రి అమిత్‌షా

**ప్రయాగ్‌రాజ్, జనవరి27 (నినాదం న్యూస్) :** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక మేళాగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న 'మహాకుంభ్'లో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా సోమవారం పాల్గొన్నారు. గంగా, యుమనా, సరస్వతీ నదులు సంగమించే త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. దీనికి ముందు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్న అమిత్‌షాకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాష్ట్ర మంత్రులు సాదర స్వాగతం పలికారు. అమిత్‌షా షెడ్యూల్ ప్రకారం, బడే హనుమాన్ జీ ఆలయాన్ని సందర్శిస్తారు. జునా అఖారాను సందర్శించి అఖారా మహారాజ్, ఇతర అఖారా సాధువులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారు. గురు శరణానంద్ జీ ఆశ్రమాన్ని సందర్శించి గురు శరణానంద్, గోవింద్ గిరి జీ మహారాజ ్‌ను కలుసుకుంటారు. శృంగేరి, పూరి, ద్వాకరా శంకరాచార్యులను కలుసుకోవడంతో ఆయన పర్యటన ముగుస్తుంది.

# టూరిజంపై నిర్లక్ష్యం చేశారు

- అభిశృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి
- స్పీకర్ అయ్యన్న పాత్రుడు వెల్లడి

**విశాఖపట్నం,జనవరి27 (నినాదం న్యూస్) :** ఎపిలో టూరిజానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని.. కానీ ఎందుకో ఎక్కువ అభివృద్ధి జరగలేదని ఎక్కడో లోపం ఉందని ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుఅన్నారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి వరకు అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. సోమవారం నాడు వైజాగ్ రీజినల్ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఏపీ స్పీకర్ మాట్లాడుతూ.. విశాఖ బెస్ట్ సిటి అని అయినా ఎందుకో అనుకున్నంత అభివృద్ధి జరగలేదన్నారు. నర్సీపట్నం 14 కిలోమీటర్ల దూరంలో లంబసింగి ఉందని.. అక్కడ సరైన వసతి లేదన్నారు. బాత్రూంలు లేవని. టూరిస్టులు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాత్రికి నర్సీపట్నంలో ఉండి.. ఉదయం లంబసింగి కి వెళ్ళవల్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని టూరిజం మంత్రిని కోరుతున్నామన్నారు. లంబసింగికి వచ్చిన వారు అల్లూరి స్మారక చిహ్నం దగ్గరకు వెళ్తారని తెలిపారు. లంబసింగి, అల్లూరి పార్క్ , బొజ్జన కొండని పర్యాక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. లంబసింగి నుంచి భద్రాచలం శ్రీరాముడు దేవాలయానికి వెళ్లే ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అరకు కాఫీ ఎంతో రుచిగా ఉంటుందని తెలిపారు. రాజమండ్రి ఎయిర్ పోర్ట్ నుంచి విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వరకు నాలుగు లైన్లు రోడ్డు మంజూరు అయిందని.. ఈ మార్గమధ్యలో పర్యాటక అభివృద్ధి చేయాలని తెలిపారు. గాజువాకలో యారాడ బీచ్ చాలా అందమైన బీచ్ ఉందన్నారు. ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టడానికి వచ్చిన వారికి పర్మిషన్లు ఇవ్వడానికి ఎందుకు ఎక్కువ సమయం పడుతుందని ప్రశ్నించారు. అనుమతులు ఇవ్వడానికి వన్ ఇయర్ కావాలా అని స్పీకర్ అడిగారు. వన్ వీక్‌లో ఎస్ ఆర్ నో చెప్పాలని అప్పుడే టూరిజం అభివృద్ధి చెందుతుందని అభిప్రాపడ్డారు. టెంపుల్ టూరిజం డెవలప్ మెంట్ చేయాలన్నారు. నెగిటివ్ మైండ్ వదని పాజిటివ్ మైండ్‌తో విశాఖను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు అందమైన బీచ్ ఉందని.. మధ్య మధ్యలో హాట్స్ వేసి పర్యాటకులను ఆకర్షించాలన్నారు. విశాఖ బీచ్‌కు ఎవరైనా టీ తాగడానికి వస్తారా అని ప్రశ్నించారు. గోవాకు ఎందుకు వెళున్నారో అందరికీ తెలుసన్నారు. 'మనకు కొన్ని రూల్స్ ఉన్నాయి.. బీచ్‌లకు వైన్ తాగడానికి కాకుండా.. టీ తాగడానికి పర్యాటకులు వస్తారా ? బీచ్ వాలీ బాల్, బీచ్ కబడ్డీ పెట్టండి.. స్పోర్ట్స్ లవర్స్ ఆస్వాదిస్తారు. ట్రైబల్ ఏరియాలో కొన్ని నిబంధనలు సవరిస్తే బాగుంటుందనుకుంటున్నాను. ట్రైబల్స్ ఏరియాలో ట్రైబల్స్ ఎక్కువగా పెట్టుబడులు పెట్టగలరా? నాన్ ట్రైబల్స్ పెట్టుబడులు పెడితే తమ పెట్టుబడికి భద్రత ఉండదు ఏమో భయపడుతున్నారు. దీనికి ఏమైనా రెమిడి ఉందా? అధికారులు స్టడి చేయలి. నేను స్పీకర్ గా మాట్లాడడం లేదు...ఒక పౌరుడిగా మాట్లాడుతున్నాను' అని ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

# వైసీపీ హయాంలో మంత్రులంతా డమ్మీ

- పార్లమెంటులో తనను అవమానించిన వైసిపి
- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**గుంటూరు, జనవరి27 (నినాదం న్యూస్) :** వైసీపీ హయాంలో మంత్రులకు ఎలాంటి అధికారం లేదని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. బీసీల ధైర్యాన్ని చూపించి పార్లమెంటులో తాను గట్టిగా నిలబడ్డానని తెలిపారు. తనను గతంలో పార్లమెంటులో అవమానించేలా వైసీపీ సభ్యులు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రన్నాయుడు వారసుడిగా వచ్చిన తనను 3సార్లు ఎంపీగా గెలిపించారని గుర్తుచేశారు. వయసులో చిన్నవాడినైనా తనకు కేంద్రమంత్రిగా చంద్రబాబు అవకాశం కల్పించారని చెప్పారు. బీసీలంటే చంద్రబాబుకు ఎంత ప్రేమో చెప్పేందుకు తానే నిదర్శనమన్నారు. బీసీలంతా ఐకమత్యంతో పనిచేసి సమస్యల పరిష్కారం కోసం పని చేద్దామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో రామ్మోహన్ నాయుడు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఏపీలో బీసీల నాయకత్వానికి స్వర్గీయ ఎన్టీఆర్ పునాదులు వేశారని తెలిపారు. నేటి తరానికి ఈ విషయాలన్నీ తెలియజెప్పాల్సిన అవసరముందని అన్నారు. పంచాయతీ మెట్లు ఎక్కలేని బీసీలను పార్లమెంటు మెట్లు ఎక్కేలా తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ వేసిన పునాదులను పటిష్టం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. బీసీలకు ఏదైనా కొత్త పథకం ప్రారంభమైందంటే అది కేవలం టీడీపీ హయాంలోనే అని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలతో బీసీలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని అన్నారు. బీసీ బిడ్డలు నేడు వైద్యులుగా, ఇంజనీర్లుగా దేశవిదేశాల్లో స్థిరపడేందుకు చంద్రబాబు కృషి చేశారని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ఒక్కరితో సాధ్యం కాదు... అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని ఏలే తరంలో మన బీసీలు కూడా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా అండగా నిలిచారు కాబట్టే టీడీపీ అభ్యర్థులకు రికార్డు మెజార్టీలు దక్కాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# గుల్లెయిన్ బారే సింద్రోమ్‌తో తొలిమరణం

- 101కు చేరిన పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య
- 16 మంది రోగుల పరిస్థితి విషమం

**ముంబై, జనవరి27 (నినాదం న్యూస్) :** గుల్లెయిన్ బారే సింద్రోమ్‌తో మహారాష్ట్రలో తొలి మరణం నమోదైనట్లుగా తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణంగా మరణించినట్లుగా ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో సింద్రోమ్ బారినపడుతున్న రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికిపైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సింద్రోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు. ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సింద్రోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పుణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పుణేలోని సింఘాడ్ రోడ్డులో గరిష్ఠ సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇండ్లు పుణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇండ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి. గుల్లెయిన్ బారే సింద్రోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారుతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బానిపడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శుభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు సూచించారు.

# కుంభమేళాలో ఆ రోజు ఎంతో పవిత్రం

**న్యూఢిల్లీ, జనవరి27 (నినాదం న్యూస్) :** ఈసారి జరుగుతున్న మహాకుంభమేళా అత్యంత పవిత్రమైనది. 144 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జరిగే అరుదైన ఖగోళ అమరిక ద్వారా వచ్చిన ఈ కుంభమేళా ఆధ్యాత్మికపరంగా ఎంతో విశిష్టమైనది. మహా కుంభమేళా సమయంలో అమృత స్నానానికి అత్యంత ప్రాముఖ్యతమైనది. కుంభమేళా పూర్తయ్యేలోగా 6 అమృత స్నానాలు ఉంటాయి. ప్రతి ఒక్కదానిని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ప్రత్యేకమైన రోజులలో రావడమే ఇందుకు కారణం. మకర సంక్రాంతి నాడు జరిగిన అమృత స్నాన్?తో సమానంగా మౌని అమావాస్య అమృత స్నాన్‌ను పరిగణిస్తారు. ఈ రోజున ఋషులు, సాధువులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. అందుకే ఈ అమృత స్నాన్ సమయంలోనే నాగ సాధువులకు దీక్ష కూడా ఇస్తారు. అదే మౌని అమావాస్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. మౌని అమావాస్య 2025 జనవరి 29న జరుపుకుంటారు. ఈ రోజునే మహాకుంభమేళాలో రెండవ అమృత స్నాన్ జరుగుతుంది. కుంభమేళా సమయంలో అమృత స్నానం ఆచరించడాన్ని అత్యంత పవిత్రమైనదిగా విశ్వసిస్తారు. మౌని అమావాస్య రోజుకు జరిగే అమృతస్నాన్‌కు మరింత ప్రాముఖ్యత ఉంది. అందువల్ల ఈ రోజున మహాకుంభ సమయంలో త్రివేణి సంగమంలోని పవిత్ర జలాలతో స్నానం చేయడాన్ని అమృతతుల్యంగా భావిస్తారు. హిందూ పురాణాలు ప్రకారం మౌని అమావాస్య నాడు అమృత స్నానం చేయడాన్ని అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. సందర్భంలో పితృ పూజ చేసి పూర్వీకులను గౌరవిస్తే వారి ఆశీర్వాదాలు దక్కి కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. శివుని ఆరాధనకు, తాంత్రిక అభ్యాసాలు, మంత్ర సాధన, మంత్రాలను పఠించడానికి అత్యంత పవిత్రమైన రోజు ఇదే. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు పోటెత్తుతున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు నలుమూలల నుంచి తరలివస్తున్నారు.

# రెడ్‌బుక్ నుంచి విజయసాయి తప్పించుకోలేరు

- చేసిన తప్పలకు శిక్షలు అనుభవించాల్సిందే
- టిడిపి నేతల ఘాటు వ్యాఖ్యలు

**విశాఖపట్నం, జనవరి27 (నినాదం న్యూస్) :** రాజీనామా చేసినా, రెడ్‌బుక్ నుంచి తప్పించుకోలేరని మాజీ ఎంపీ విజయసారెడ్డికి టీడీపీ నేతలు స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్నారు. నారా లోకేష్ రెడ్‌బుక్‌లో వైసీపీ హయాంలో తప్పుచేసిన నేతలు, అధికారులను వదిలిపెట్టబోమని టీడీపీ నేతలు వార్నింగ్ ఇచ్చారు. తాజాగా విజయసారెడ్డిపై తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్ బుక్ ఇంకా ఓపెన్ చేయకుండానే విజయసారెడ్డి రాజీనామా చేశారని విమర్శించారు. రాజీనామా చేసినా విజయసాయిని వదిలిపెట్టబోమని.. రెడ్‌బుక్ పని ఆగదని పల్లా శ్రీనివాస్ హెచ్చరించారు. వైసీపీ హయాంలో అందరిని ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారని ఆరోపించారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి ఏపీకి అన్యాయం చేశారని విమర్శలు చేశారు. పబ్లిక్ సెక్టార్‌లను ముంచేయాలని జగన్ చూశారని పల్లా శ్రీనివాస్‌రావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని పల్లా శ్రీనివాస్‌రావు అన్నారు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని ఉద్ఘాటించారు. దావోస్‌లో అగ్రిమెంట్లు అవ్వవు, అది చర్చా వేదిక అని చెప్పారు. రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి దావోస్ చాలా ఉపయోగపడుతుందని వివరించారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టేలా చంద్రబాబు కృషి చేశారని పల్లా శ్రీనివాస్‌రావు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం ఎవ్వరికీ అందుబాటులో ఉండేవారు కాదని.. ఇప్పుడు సీఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్నారని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. దావోస్‌లో చంద్రబాబు పెద్దన్న పాత్ర పోషించారని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికే కాకుండా దేశం గురుంచి మాట్లాడటం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. దావోస్ ఫలాలు తప్పనిసరిగా ఏపీకి అందుతాయని తెలిపారు. యువగళం ద్వారా మంత్రి నారా లోకేష్ ప్రజల్లోకి వెళ్లారని చెప్పారు. ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన తెచ్చుకున్నారని అన్నారు. మంగళగిరిలో ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు లోకేష్ మరింత చేరువయ్యారని చెప్పుకొచ్చారు. తాము కూడా లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. నాటి యువ గళం అడుగులే, నేడు ప్రజాగళంగా మారి ప్రత్యర్థుల గుండెల్లో పిడుగులై పడ్డాయని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. యువ నేత నారా లోకేష్ పాదయాత్ర వైసీపీ పాలిట దండయాత్రగా మారి 11 సీట్లకు పరిమితం చేశాయని విమర్శించారు. యువగళం పాదయాత్ర చేపట్టి రెండేళ్లు పూర్తి అయినా సందర్భంగా నారా లోకేష్‌కు ప్రణవ్ గోపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రగతని మార్చేసిన లోకేశ్ యువగళం : యరపతినేని

**పల్నాడు,జనవరి27 (నినాదం న్యూస్) :** యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్ర గతినే తిరగరాసిందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. యువగళం 3132 కి.మీ. మేర పాదయాత్ర పూర్తి చేసి వైసీపీకు సమాధిరాళ్లు పాతుకుంటూ వచ్చారని విమర్శించారు. లోకేష్ పాదయాత్ర చేయకపోయుంటే రాక్షస జగన్ రాష్ట్రాన్ని కబలించేవాడని ఆక్షేపించారు. యువగళం ద్వారా టీడీపీకి , ప్రజాస్వామ్యానికి కొత్తఊపిరి పోశారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

## బీజేపీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే

# మధ్య రాజుకుంటున్న విభేదాలు

- ఒకరి కార్యాలయంపై మరొకరు దాడి

**డెహ్రాడూన్,జనవరి27 (నినాదం న్యూస్) :** బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే మధ్య నెలకొన్న విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఒకరి కార్యాలయంపై మరొకరు రాళ్లు రువ్వడంతోపాటు కాల్పులు జరుపుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్ ఆదివారం తుపాకులు చేతపట్టి తన అనుచరులతో కలిసి ఖాన్‌పూర్ స్వతంత్ర ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కున్వర్, ఆయన అనుచరులు అక్కడ హంగామా చేశారు. ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కార్యాలయంపై కాల్పులు జరుపడంతోపాటు రాళ్లు రువ్వి దుర్భాషలాడారు. కాగా, ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కూడా ధీటుగా స్పందించారు. తన అనుచరులతో కలిసి కున్వర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ రాళ్లు రువ్వడంతోపాటు పిస్టల్‌తో కాల్పులు జరిపి దూషించారు. ఇంతలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరస్పరం ఫిర్యాదులు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ శనివారం రాత్రి లంధౌరాలోని తన భవనంపై దాడి చేశాడని, తనను దుర్భాషలాడినట్లు బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్ ఆరోపించారు. దీనిపై స్పందించిన తనను పోలీసులు అరెస్ట్ చేశారని, ఇది అన్యాయమని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా తాను పోరాడతానని అన్నారు. కాగా, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ మధ్య చాలా కాలంగా విరోధం నెలకొన్నది. దీంతో ఒకరిపై మరొకరు ఆరోపించుకోవడంతోపాటు సోషల్ మీడియాలో విమర్శించుకోవడం ఈ ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వారిద్దరి వద్ద ఉన్న పిస్టల్స్ లైసెన్స్ రద్దు కోసం జిల్లా మేజిస్ట్రేట్‌కు సిఫార్సు చేస్తామని పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరాలి..

- రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి
- ఖమ్మంలోని 15వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, జనవరి27(నినాదం న్యూస్):** అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు. పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపై దాడి హేయమైన చర్య

- మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్



**దమ్మపేట, జనవరి 27( నినాదం న్యూస్):** చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో జరిగిన గ్రామ సభలో ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు మోహన్ రావు, కోడెం రవి లపై కాంగ్రెస్ గుండాల దాడిని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ తీవ్రంగా ఒక ప్రకటనలో సోమవారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై కాంగ్రెస్ గుండాల దాడి సిగ్గుమాలిన చర్యని, ప్రజా క్షేత్రంలో ప్రజల తరఫున పోరాడే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, గ్రామ సభలో ప్రశ్నిస్తే ఇలా దాడులు చేయడం హేయమైన చర్యని ఆరోపించారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ఇటువంటి దాడులు జరగలేదని, ప్రశాంతంగా ఉన్న అశ్వరావు పేట నియోజకవర్గాన్ని 13 నెలల కాంగ్రెస్ పాలనలో దాడులు చేస్తూ కక్షపూరిత రాజకీయాలకు నిలయంగా మారడం శోచనీయమన్నారు. ప్రశ్నిస్తున్న ప్రజాప్రతి నిధులపై అక్రమంగా కేసులు బనాయిం చడం, నిలదీస్తే దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఆరు గ్యారెంటీల హామీలు అమలు పరిపాలన గాలికి వదిలేసి ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకు న్నారని వ్యాఖ్యానించారు. దాడులకు భయ పడమని ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని మా పార్టీ నాయకుల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు మృతి



**వైరా, జనవరి 27 (నినాదం న్యూస్):** వైరా మండలంలోని గౌండ్లపాలెం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ఎడమ కాలువలో పల్టీ కొట్టడంతో యువకుడు అక్కడికక్కడ మృతి చెందాడు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగులను గ్రామానికి చెందిన పూట వెంకటేశ్వరరావు (26) తన బంధువులు మట్ట వెంకటేశ్వరరావు జిడుగు అయ్యప్పలతో కలిసి ఆదివారం అర్ధరాత్రి సొంత పనుల నిమిత్తం వేరు వేరు ద్విచక్ర వాహనాల మీద ఏనుకూరు మండలం సోమలగడ్డ గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్తున్నారు. తోట వెంకటేశ్వరరావు వెళ్తున్న ద్విచక్ర వాహనానికి గౌండ్లపాలం గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద కుక్క అడ్డు రావడంతో వెంకటేశ్వరరావు కుక్కను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కుడి వైపు ఉన్న రిజర్వాయర్ ఎడమ కాలువలో పల్టీ కొట్టింది. దాంతో వెంకటేశ్వరరావు తలకు కాలువ సైడ్ వాల్ బలంగా తలగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తమతోపాటు వస్తున్న వెంకటేశ్వరరావు ఎంతకి రాకపోవడంతో వెతికిన బంధువులు వెంకటేశ్వర మృతదేహాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై ఎస్సై అంకెవరపు వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- నులిపురుగుల నివారణ, కుష్టువ్యాధి నివారణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, జనవరి27(నినాదం న్యూస్):** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధిగ్రస్తుల చికిత్స అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలని అధికారులకు సూచించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 మంది ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు, 1618 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని, జూనియర్ కళాశాలల్లో గుర్తించిన మొత్తం 2 లక్షల 36 వేల 676 మంది విద్యార్థులు, మొత్తం 3 లక్షల 11 వేల 317 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని అన్నారు. అలాగే జనవరి 30న గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని, మనకు కుష్టు వ్యాధిగ్రస్తులు తగ్గుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ వ్యాధి వస్తుందని అన్నారు. ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్యులను సంప్రదించాలనే అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఈ గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట రమణ, డిఇఓ సోమశేఖరశర్మ, డిడబ్ల్యూఓ కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం క్రీడలు నిర్వహించడం అభినందనీయం

- వెల్‌నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు క్రికెట్ లీగ్
- ప్రారంభించిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్):** మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అలాంటి క్రికెట్ లీగ్ వెల్నెస్ హాస్పిటల్స్ నిర్వహించడం అభినందనీయం అని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ ను ఎండి సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొదు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 24 టీమ్స్ పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి క్రికెట్ ను మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభించారు. బ్యాటింగ్ చేస్తూ చదువుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని గమనించి క్రికెట్ లీగ్ ను ఏర్పాటు చేసిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బొదు అశోక్ కుమార్ ను అభినందిస్తూ, ఆశీర్వదిస్తున్నామన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ఈ క్రీడలలో పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, నిర్మల్ నుంచి వివిధ కళాశాలలు క్రికెట్‌లో పాల్గొనడం చూస్తుంటే రాబోవు రోజుల్లో ఉమ్మడి జిల్లా నుంచి గొప్ప క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదుగుతారని నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, క్లస్టర్ హెడ్ భార్గవ్, జిఎం మన్నె రాజేష్, వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా నాయకుడి అరెస్టు

- విలేకరుల సమావేశంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27(నినాదం న్యూస్):** వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా లోని నాయకుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడించారు. చోరీకి సంబంధించిన వివరాలు సోమవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మహారాష్ట్రకు చెందిన కరణ్ సింగ్, కరణ్ సింగ్ బాపూరి, మనోహర్ సింగ్,అజయ్ సింగ్ లు కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో పలు చోట్ల చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ ముఠా చోరీలకు పాల్పడే ముందు ద్విచక్ర వాహనాలను చోరీ చేసి ఆ వాహనాలపై అర్ధరాత్రి వారిని గుర్తుపట్టకుండా మంకీ క్యాప్ లు ధరించి ఇనుపరాడ్ తో షట్టర్ కు ఉన్న తాళాలను కట్టర్ తో తొలగించి షట్టర్ ను పైనకు ఎత్తి ముందుగా ఒక వ్యక్తిని లోపలికి పంపించి చోరీకి పాల్పడుతున్నారని తెలిపారు. ఈ దొంగల ముఠా నగర%శీ%లోని పూసల గల్లీతోపాటు హైదరాబాద్ రోడ్ లో గల శ్రీనగర్ కాలనీ లోని మెడికల్ లో చోరీకి పాల్పడ్డారని, అదేవిధంగా చంద్రశేఖర్ కాలనీలోని ఓ మెడికల్ షాపులో , సుభాష్ నగర్ లోని ఒక షాపు వద్ద చోరీకి పాల్పడి సీసీ కెమెరాకు సంబంధించిన డివిఆర్ ని తీసుకొని వెళ్ళిపోయినట్లు ఏసీ పీ వెల్లడించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు ఇందులో భాగంగా నగరంలోని గంజ్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న కరెన్ సింగ్ ని అదుపులోకి తీసుకొని విచారించారు. అదేవిధంగా ఈనెల తొమ్మిదవ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో ఒక ఇంటి ముందు నిలిపిన హెూండా షైన్ ను నకిలీ తాళంతో దొంగిలించారన్నారు. దొంగిలించిన వాహనంతో రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల తిలక్ గార్డెన్ కాంప్లెక్స్ మెడికల్ షాప్ లో చోరీకి పాల్పడి 85వేల నగదును దొంగిలించారు. అదే రోజు పూసల గల్లీలోని ఒక బట్టల షాపు షట్టర్ తాళాలు తొలగించి రెండు లక్షల 40 వేల రూపాయలు నగదును ఎత్తుకొని వెళ్ళారని తెలిపారు. దీంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారని మరో ముగ్గురి కోసం ప్రత్యేక బలగాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ 11 దొంగతనం కేసులలో ఆరు లక్షల సొత్తు చోరీకి గురికాగా నిందితుడి వద్ద నుంచి 20వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని, పరార్ లో ఉన్న ముగ్గురు నిందితులు దొరికితే మిగతా సొత్తు కూడా దొరికే అవకాశాలు ఉన్నాయని అన్నారు. నిందితుడు నుండి చోరీకి గురైన వాహనంతో పాటు చోరీకి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి పాల్గొన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడి చేయడం అమానుషం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని

**ఖమ్మం, జనవరి27(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై అధికారులను అడిగినందుకు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై దాడి చేయడం బాధాకరమని ఎమ్మెల్సీ, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ అన్నారు. సోమవారం దాడికి గురైన రవి అనే కార్యకర్తను హాస్పిటల్‌కి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 4 పథకాలను అమలు చేయడానికి నిన్న ఏర్పాటు చేసిన సభలో బెండలపాడు గ్రామంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేయగా, తన తలకు బలమైన గాయం కాగా ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రవిని చేర్పించారు. ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని మరియు తన కుటుంబ సభ్యులను హాస్పిటల్ నందు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు, తదితర అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం, జనవరి 27(నినాదం, న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొల్లమాంబ సంఘం ఆధ్వర్యంలో కుమ్మరుల సమావేశం



**వైరా, జనవరి 27 (నినాదం న్యూస్):** వైరా మండలంలో గుమ్మడిదల వెంకట నారాయణ ఆధ్వర్యంలో కుమ్మరుల ఐక్యతను చాటుతు కుమ్మరులు రాజకీయం గా ఎదుగుదలకు ప్రోత్సహించాలని రాబోయే గ్రామ మండల మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో కుమ్మరుల ప్రాతినిధ్యం పెరగాలని అదేవిధంగా కుమ్మరులు సమస్యలు తెలుసుకోని వాటిని పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని ముఖ్యంగా రాజకీయం చైతన్యం తీసుకురావాలని దానికి సంబంధించినా విధి విధానలు ద్వార ముందుకు వెళ్లి కుమ్మరుల ఐక్య తను పెంపోదించేలా మందుకు వెళ్ళాలని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు సిలువేరు జనార్ధన్ దరిపల్లి చంద్రశేఖర్ చలిగంటి బిక్షం దునుకు వేలాద్రి దరిపల్లి వీరబాబు కొల్లూరి పరిశురాం విలాసాగరం వెంకటేశ్వర్లు కొత్త పల్లి వెంకటేశ్వర్లు సంగేపు వేంకటేశ్వర్లు కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఇనాగంటి ప్రసాద్ సంగెపు కృష్ణ ధరిపల్లి సాయి గుడిమెట్ల రవి విలాసాగారం నరేష్ కొత్తపల్లి నవీన్ దరిపల్లి మధు విలాసాగరం సురేంద్ర తదితరులు పాల్గొని సమావేశం ని విజయవంతం చేశారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం, జనవరి27 (నినాదం న్యూస్):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతాయని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ , తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని , ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయపాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి , ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.


## దాంపత్య జీవనానికి శివపార్వతులే ఆదర్శం

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్):** ఇందూర్ భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో వినాయక నగర్ బస్వ గార్డెన్‌లో గత ఏడు రోజులుగా బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే శ్రీ శివ పురాణ ప్రవచనములు జరుగుతున్నాయి. సోమవారం చివరి రోజు శివపార్వాతుల కళ్యాణనికి వేల సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ అంగరంగ వైభోవంగా కల్యాణమహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ప్రత్యేక పూజ,కళ్యాణం, హారతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. హిందూ ధర్మంలో జరిగే పెళ్ళి, కన్యధానం, దాంపత్యం యొక్క గొప్పతనం వల్లే ప్రచాత్య దేశాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఆదర్శ దంపతులైన శివపార్వతులు దాంపత్యం జీవనం సాగించే అందరికి ఆదర్శం అన్నారు. మహాశివుడు పార్వతి దేవిని గౌరవించి అర్థ శరీరభాగాన్ని ఇచ్చి అర్ధనారీశ్వరుడిగా మారి సమస్త మానవాళికి స్త్రీగా భార్యను ఎలా గౌరవించలో గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. సనాతన ధర్మ రక్షణకు కంకణ బద్ధులై హిందూ జాతిని జాగృతం చేయడంలో ఇందూర్ భక్త బృందం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. అనంతరం భక్తులకు నిర్వహించిన మహా అన్నదానంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, చెన్న గంగరత్నం, పార్శి రాజు, ఎంసాని రవి, లఖిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్):** వరుస బైక్‌ల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నేరస్తులను పట్టుకున్నట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఏసీపీ అందించిన వివరాల ప్రకారం తాడెం అనిల్ కుమార్, ద్యావంగుల సంతోష్,వొల్లెపు గోపి లు మద్యం కు బానిసలై,జల్సాలకు పోయి నగరం లో వరుస బైక్ ల దొంగతనాలకు పాల్పడుతున్నారని, పాలిటెక్నిక్ కళాశాల ముందు పార్క్ చేసిన బైకు దొంగతనం కావడంతో ఫిర్యాదు దారుడు మూడో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కంటేశ్వర్ ప్రాంతంలో మూడో పోలీస్ స్టేషన్ ఎస్సై హరిబాబు,సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి వారిని చూసి బైకు పై పారిపోతుండగా పట్టుకొని విచారించగా సదరు వ్యక్తి చెవిటి,మూగ కావడంతో సైగల ద్వారా వివరాలు అడగగా జల్సాల కోసం తాను బైక్ లు దొంగతనం చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన సిఐ,ఎస్సై హరిబాబు,సిబ్బందిలను అభినందించి రివార్డు కొరకు సిపి కి నివేదిస్తామన్నారు.

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

- సమస్యల పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జనవరి 27 (నినాదం న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమ వారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకుని, వారి నుండి తీసుకున్న 89 దరఖాస్తుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని, అట్టి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయ ఈఓగా మహేశ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** దక్షణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ నూతన ఈఓగా మహేష్‌ను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కాళేశ్వర గర్భగుడిలో ప్రైవేట్ ఆల్బం షూటింగ్ వివాదస్పదం కాగా ఈ ఘటనపై విచారణ చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆలయ ఈఓను బాధ్యత నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆలయ ఈఓగా మహేష్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం ఆయన రెగ్యులర్ కార్యనిర్వహణ అధికారిగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో పలువురు ఆలయ సిబ్బంది, అర్చకులు నూతన ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

- తహసీల్దార్‌కు పీఆర్టీయూ నాయకుల వినతి



**మహాముత్తారం, జనవరి 27 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రతలేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్టీయూ మహాముత్తారం మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుకూలంగా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2004 సెప్టెంబర్ 1 నుండి సీపీఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని ఆయన గుర్తు చేశారు. భద్రత లేని సీపీఎస్ విధానాన్ని దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారని, పెన్షన్ అనేది భిక్ష కాదని పెన్షన్ అనేది ప్రభుత్వ ఉద్యోగి హక్కు అన్నారు. సీపీఎస్ విధానాన్ని ఉద్యోగులు అందరు వ్యతిరేకిస్తున్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా పాత పెన్షన్ పోలి ఉండేలా తమ ఉద్యోగులకు ఏప్రిల్ 01 నుండి యూపీఎస్ విధానం అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా రాష్ట్రాలను ఈ స్కీంను అమలు చేయమని కోరే అవకాశం ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చిన క్రమంలో సీపీఎస్ నుంచి యూపీఎస్ విధానం కాకుండా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్, రాష్ట్ర,జిల్లా, మండల బాద్యులు కృష్ణమోహన్, కామిడి సతీష్ రెడ్డి, జయమధుకర్ రావు, సాంబయ్య, రవీందర్ రెడ్డి,రాజేంద్ర ప్రసాద్, గీతారాణి, సంతోష్ బాబు, సుల్తాన్ పాషా, గూడెం పాపయ్య, రమేష్, హనుమంతు, మంజుల, రాజబాబు, సతీష్ రెడ్డి, వెన్నెల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ మాదిగ జాతికి గర్వకారణం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు కేంద్ర అత్యున్నత పురస్కరమైన పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికే గర్వకారణమని కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పిఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరు చెబితేనే సిగ్గుగా భావించే పరిస్థితి నుండి నేను మాదిగను అని గర్వంగా చెప్పుకునేలా చేసిన ఘనత మందకృష్ణ మాదిగదేనని కొనియాడారు. కేవలం ఎమ్మార్పిఎస్ ఉద్యమాలే మాత్రమే కాకుండా ఆరోగ్య శ్రీ, ఫింఛన్లు వివిధ పథకాల అమలుకై పోరుబాట సాగించాడని గుర్తుచేశారు. అదేవిధంగా తెలంగాణలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయడమే ధ్యేయంగా ఫిబ్రవరి 7న నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికై మండలంలోని మాదిగ జాతి ప్రజలు బారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ వర్కింగ్ గద్దల మహేష్, ఉపాధ్యక్షుడు చీపెల్లి చిన్ని, కడారి విక్రం, రామిళ్ల కిరణ్, కోటపర్తి శ్రీనివాస్, కొండయ్య, రాజేంద్ర ప్రసాద్, రామిళ్ల రాజు, సునీల్, సమ్మయ్య, స్వామి, బొడ్డు పోశయ్య, పొట్ట రమేష్, బాపు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, జనవరి 27 (నినాదం న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది బాధితులతో ఎస్పి మాట్లాడి, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ బాధితుల సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకొవాలని సంబధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని, బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ పొందుపరచాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## గౌరారంలో క్రికెట్ పోటీలు



**చింతపల్లి, జనవరి 27( నినాదం న్యూస్) :** మండలంలోని గడియ గౌరారం గ్రామంలో స్నేహపూర్వక క్రికెట్ పోటీలను నిర్వహించారు. విలేజ్ ప్రీమియం లీగ్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో వివి ఆర్. బ్రదర్స్ ప్రథమ బహుమతిని దక్కించుకోగా, ద్వితీయ బహుమతిని అంబేద్కర్ యూత్ సభ్యులు దక్కించుకున్నారు. అయితే ఈ పోటీల నిర్వహణకు మండల కాంగ్రెస్ నాయకుడు ఉజ్జిని నరేందర్ రావు ప్రథమ, ద్వితీయ బహుమతుల కింద నగదు అందజేయగా, నాగమళ్ళ యాదగిరి షీల్డ్ లను అందజేశారు. గుండెబోయిన శ్రీశైలం, గుండెబోయిన సైదులు , కంబాలపల్లి గిరి , మురళీధరచారి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో అధికారుల పాత్ర వెలకట్టలేనిది

- జిల్లా అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు





**భూపాలపల్లి, జనవరి 27 (నినాదం న్యూస్):** జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి మరియు ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**టీజీవో డైరీ ఆవిష్కరణ**

సోమవారం ఐడిఓసి కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ డైరీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, టీజీవో సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, టీజీవో డైరీ ప్రతి సంవత్సరం అందుబాటులోకి తెస్తున్నారని, ఆర్గనైజేషన్ పనితీరు, కార్యక్రమాలను సమీక్షించడానికి, ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే ముఖ్యమైన సాధనమని ఆయన పేర్కొన్నారు. డైరీలో ప్రభుత్వ నిర్ణయాలు, జీవోలు, సమకాలీన అంశాలకు సంబంధించిన సమాచారం ప్రస్తావించబడిందని ఆయన అన్నారు. టీజీవో ప్రతినిధులు, తమ సంఘం యొక్క అభివృద్ధి దిశగా జిల్లా కలెక్టర్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, గెజిటెడ్ సంఘ నాయకులు నరేష్, మధుసూదన్, సునీత, మల్హార్ నాయక్, కుమార స్వామి, శ్రీనాథ్, విజయ భాస్కర్, తిరుపతి, శ్రీనివాస్‌ాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి జనవరి 27 (నినాదం న్యూస్):** ప్రతి పల్లెలో మూలమూలన అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి గ్రామాలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. రూ.386 లక్షలతో పలు అభివృద్ధి పనుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా నిజాంపల్లి గ్రామంలో నిజాంపల్లి నుండి గాంధీనగర్ వరకు రూ.240 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో కొత్తపల్లి పీడబ్ల్యుడీ రోడ్డు నుండి గాంధీనగర్ వరకు రూ.146 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూనే భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందినప్పుడే ప్రజల జీవన శైలి మారుతుందని అన్నారు. నాణ్యతతో కూడిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

**మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ..**

కొత్తపల్లిగోరి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల అనంతరం మండలంలో పలువురి మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. నిజాంపల్లి గ్రామంలో లక్కర్సు మొగిలి, కోనరావుపేట గ్రామంలో పాంచాల ప్రకాష్, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గజ్జెల్లి రాజలింగం, రేగొండ మండలం కొత్తపల్లి(బీ) గ్రామంలో కనుకుంట్ల సంపత్ రావు, గూడెపల్లి గ్రామంలో లింగంపల్లి రాఘవరావు, నిమ్మల రాధమ్మ లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. కాగా, ఆయా కుటుంబ సభ్యుల ఇళ్లకు స్వయంగా ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటానని అన్నారు.

## బహుజన యువత రాజకీయాల్లోకి రావాలి

- తడికల శివకుమార్



**వెంకటాపురం(నూగూరు)జనవరి 27,నినాదం న్యూస్ :** బహుజన యువత రాజకీయాల్లోకి రావాలని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇన్చార్జి తడికెల శివకుమార్ అన్నారు. వెంకటాపురం మండల పరిధిలోగల ఆలుబాక గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో నూతన వ్యక్తుల చేరికల కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరన్న నాయకులకు పార్టీ యొక్క సిద్ధాంతం ప్రకారం దిశా నిర్దేశం చేశారు. బహుజన సమాజ్ పార్టీలో జనాభా దమాషా ప్రకారం అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎవరు ఎంత జనాబో వారికి అంత అనేది బహుజన్ సమాజ్ పార్టీ నినాదంగా పేర్కొన్నారు. రాజ్యాంగమే మేనిఫెస్టోగా కలిగిన ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని వివరించారు. సర్వజనహితాయ సర్వజన సుఖాయ అనేది పార్టీ సిద్ధాంతమని పునరుద్ఘటించారు. అనంతరం ఆలుబాక గ్రామానికి చెందిన యువకులను పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన సొల్లేటి గణేష్, బొల్లె సతీష్, కంతి నేత్రనంద్ కుమార్, సబ్కా సాయికుమార్ లకు అభినందనలు తెలియజేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ప్రేరణతో బహుజన యువత రాజకీయాలు చేయాల్సిందే అని ఉత్సాహాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి జనగం కేశవరావు లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్టిక్కర్‌తో తిరిగిన కారుపై చర్యలు తీసుకోవాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పేరున ఉన్న ఎమ్మెల్యే స్టిక్కర్‌ను కారుకు అంటించి తిరుగుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ములుగు పోలీస్‌స్టేషన్‌లో బీసీ సెల్ నాయకులు ఫిర్యాదు చేశారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మంత్రి సీతక్క ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకుని తిరుగుతున్న కారుపై తగు విచారణ జరపాలని ములుగు ఎస్పికి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఫిర్యాదు చేశారు. టీఎస్ 02 ఎఫ్‌బీ 8239 నెంబర్ గల కారు కరీంనగర్ జిల్లా చింతకుంటకు చెందిన దాసరి రవి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లాలో ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకుని అక్రమంగా తిరుగుతున్న కారుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, విద్యార్థి సంఘం అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, జిల్లా బీసీ సెల్ కొత్తకొండ రమేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేసోజు అభినవ్, జిల్లా నాయకులు నూనేటి పోశాలు తదితర నాయకులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** వివిధ సమస్యలపై ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల్లో పెండింగ్‌లో ఉన్న అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనీయమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమా లకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయుటలో ఒక టీంగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాల ంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిం చడంలో ప్రభుత్వ మార్గద ర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యో గికి ఆశీర్వాదమని తెలిపారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

## పాత పెన్షన్ స్కీంను ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు పరచాలి

-పిఆర్టీయు టిఎస్ డిమాండ్



**మంగపేట, జనవరి 27 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1వ తేది నుండి అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీంలో చేరకుండా పాత పెన్షన్ స్కీంను ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు పరచాలని పిఆర్టీయు టిఎస్ మంగపేట మండల శాఖ అధ్యక్షులు చందా భద్రయ్య డిమాండ్ చేశారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఉపాధ్యాయ , ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీంను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ పిఆర్టీయు టిఎస్ మంగపేట మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం భోజన విరామ సమయంలో మంగపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మంగపేట తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పార్థసారథికి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందా భద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి, కేంద్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ లో చేరకుండా పాత పెన్షన్ స్కీంను ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్దెల నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు చేరాల రాజేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు మాధురి దేవి, ఉపాధ్యక్షులు ఎస్.క్రాంతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాసర్ల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్క నర్సింగా రావు , మాజీ ప్రధాన కార్యదర్శి చింత లక్ష్మీనారాయణ, సీనియర్ కార్యకర్తలు జే.వెంకటేశ్వర్లు, సునీత , రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్

-బ్రోచర్‌ను ఆవిష్కరించిన కారింగుల అంజన్ గౌడ్



**కోదాడ, జనవరి 27 (నినాదం న్యూస్):** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 30 తారీఖున పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ పేర్కొన్నారు. గ్రాండ్ టెస్ట్ కు సంబంధించి సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మీడియా సభ్యులతో కలిసి గ్రాండ్ టెస్ట్ బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందించారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ గ్రాండ్ టెస్ట్ దోహదపడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోదాడ ,అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ విషయం తెలియజేసి విద్యార్థులను గ్రాండ్ టెస్ట్ కు హాజరయ్యేలా చూడాలని కోరారు.ఈ గ్రాండ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 5016, రెండవ బహుమతి 3,016,మూడవ బహుమతి 2016 అందజేయనున్నట్లుగా తెలిపారు. సంప్రదించిన నెంబర్ల,9701415412 ఈ కార్యక్రమంలో.. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, హరికిషన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, పూర్ణచంద్రరావు, లక్ష్మణ్, వెంకటనారాయణ, గోపాలకృష్ణ, నరేష్, సత్య రాజు, పవన్, నజీర్, రహీం, వీరబాబు, సైదులు రమేష్, మనీ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ములుగు ప్రతినిధి, (నినాదం):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, లక్ష్మీపురం, బాలాజీనగర్, మొద్దులగూడెం గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అందజేశారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు అశోక్ సూచనల మేరకు సోమవారం తొమ్మిది మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్ రావు, పెండెం శ్రీకాంత్‌పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



**మహేశ్వరం, జనవరి 27 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో స్వామివారి పూజలో ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూట ఎనిమిది హోమాలు జరిపారు. స్థానికులు ముందుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కు స్థానికులు ప్రధాన అర్చకులు ప్రత్యేక స్వాగతం పలుకుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులందరూ స్వామివారి కి భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ముదిరాజ్, సుద్దపల్లి వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, అనిమల్ ఈ రెడ్డి, యాదగిరి రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏ. బాలరాజ్ కృష్ణ నాయకులు పెద్దలు భక్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర విజయవంతానికి పూర్తి సహకారం అందించాలి

● కట్టమైసమ్మ దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో సూరారం కట్ట మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జాతర విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి చల్లని దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి యేడు అమ్మవారికి సేవ చేసేందుకు నాకు భాగ్యం కల్పిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు నా ధన్యవాదాలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, ఈ. సురేష్, ఇంద్రసేన, సాయి గౌడ్, మహేష్ కుమార్, శివరాజ్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికు వినతి



**మహేశ్వరం, జనవరి 27 (నినాదం న్యూస్) :** నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ డాక్టర్ మల్లు రవి కు వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం ఎల్ఐసి జూనియర్ సెక్రెటరీ డి వి వై శివప్రసాద్ జంగల్ సెక్రెటరీ కె. ప్రతాప్ హైదరాబాద్ టీం ఎం ఎఫ్, జాయింట్ సెక్రెటరీ వివేక్, ఏఐఆర్ఎస్ లు రామ్ కుమార్ సభ్యులు ఎంపీకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. వినతి పత్రం లో సెంటర్ గవర్నమెంట్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో తీసుకొస్తున్న మార్పులు ఎల్ఐసి సంస్థకు మరియు ఎల్ఐసి ఏజెంట్స్ మరియు డెవలప్మెంట్ ఆఫీసర్స్ నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఈ మార్పులు వెంటనే ఉపసరించుకోవాలని దేశవ్యాప్తంగా ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్స్ ఎంపీలకు వినతి పత్రాలు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్లు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

● బైక్ ర్యాలీలో ఎస్సై సత్యనారాయణ




**కొడంగల్, జనవరి 27 (నినాదం న్యూస్):** రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కొడంగల్ ఎస్సై జివి సత్యనారాయణ సూచించారు. 33వ వారం రోడ్డు భద్రతా వారోత్సవాలులో భాగంగా పట్టణంలోని యువకులతో ఆయన మాట్లాడుతూ,ద్విచక్రవాహనంపై వెళ్తున్నప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగంగా వాహనాలు అస్సలు నడపరాదనీ,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదనీ తెలిపారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపితే ప్రమాదాల భారినపడే అవకాశం ఉంటుందని,మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలకు కన్నీటిని కలిగించరాదనీ అన్నారు.ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి కోరారు..అనంతరం పోలీసులు, యువకులు లతో కలిసి హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు.

## పేదలందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి

● కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి




**అల్వాల్, జనవరి 27 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులు అందెల చూడాలని కార్పోరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో డిసి శ్రీనివాస్ రెడ్డికి లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో పలు సమస్యలపై డిసి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. రేషన్ కార్డు ఇంద్రమ్మ ఇండ్లు అర్హులైన పేదవారికి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటింటికి సర్వే చేసి అర్హులైన వారికి మాత్రం లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. డిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు తగు న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్, శరణ్ గిరి, ప్రేమ్ కుమార్ ,హనుమంతు ,తదితరులు పాల్గొన్నారు.

# పదవితో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయాలి

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనకు పదవులు అడ్డుకావని, పదవులతో సంబంధం లేకుండా నాయకులు ప్రజల్లో తిరిగినప్పుడే రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందన్నారు.అనంతరం ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎమ్మెల్యే వెచ్చించిన నిధులు, చేసిన సంక్షేమం గురించి వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో నిజాంపేట్ మున్సిపల్



కార్పొరేషన్లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, పదవులు ఉన్నాలేకున్నా ప్రజల కోసమే పని చేస్తామని అన్నారు. తమ రాజకీయ గురువు అయిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ



కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రజిత రవికాంత్, రవి కిరణ్, గాజుల సుజాత, ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, పైడి మాధవి, రాఘవేంద్ర రావు, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## క్రమవిద్యతోపాటు, పోటీ పరీక్షలలో నెగ్గేలా విద్యార్థులను ప్రోత్సహించాలి






● పాఠశాల యాజమాన్యానికి సూచించిన పలువురు వక్తలు

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం న్యూస్):** శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో రాణించి, పోటీ పరీక్షలలో నెగ్గేలా ప్రోత్సహించాలని పలువురు వక్తలు పాఠశాల యాజమాన్యానికి సూచించారు. శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతాపూర్వకంగా ఆహ్వానించి కార్యక్రమ అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యను వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవా దృక్పథంతో విద్యనందించాలని తెలిపారు. విజ్ఞానవంతులైన నిరుపేద విద్యార్థులను ఆదరించి ఉచిత విద్య అందించి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. బాల్య దశ నుంచి పాఠశాలకు వచ్చే చిన్నారులను తల్లిదండ్రుల పాలనా పాలన అందిస్తూ పాఠశాలకు రావాలంటే ఆటపాటలతో విద్యను అందించాలని, మానసిక ఒత్తిడి లేకుండా నూతన విద్యా విధానంతో చిన్నారులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులలో నిబిడీకృతమైన కళలను ప్రోత్సహిస్తూ వారు ఆయా రంగాల్లో రాణించేలా సహకరించాలని కోరారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ ప్రశంసా పత్రంతో సత్కరించారు. అనంతరం శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి అచ్యుతులందరినీ ఘనంగా సత్కరించి




కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు విద్యనందించి తీర్చిదిద్దుటకు ముందుకు వచ్చిన శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యానికి సంపూర్ణ సహకారం అందించి తమ విద్యార్థులను నమ్మకముతో పాఠశాలకు పంపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ విద్యనందించడంతోపాటు వారికి ఇష్టమైన రంగాలలో రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తామని ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి వివరించారు. తమ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డికి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లక్ష్మికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. తమకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న సహచర ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు, తల్లితండ్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు అందజేశారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తీర్చిదిద్దుతూ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని సొంటి రెడ్డి పున్నారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే సహించేది లేదు

● కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ను కలిసి ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అధికారులు చేసిన అవకతవకలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ ది ప్రజా ప్రభుత్వం, అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నారు. కొందరు అధికారులు ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారని అలా చేస్తే సహించబోమన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు పూర్తిస్థాయిలో అర్హులైన వారిని గుర్తించాలన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి, జిమ్మీ దేవేందర్, మల్లేష్ యాదవ్, పరశురాములు గౌడ్, ధర్మారెడ్డి, బుచ్చిరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, మోతి శ్రీను, కృష్ణ యాదవ్, ప్రకాష్, సదానందం, కోటేశ్వరరావు, సురేష్, ధర్మారెడ్డి, శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల కేసులపై సమీక్ష

**అల్వాల్, జనవరి 27 (నినాదం న్యూస్):** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోస్థానిక ఆర్.డి. ఓ. శ్యాం ప్రసాద్ అధ్యక్షతన డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో షెడ్యూల్డ్ కులాల వారు నమోదు చేసిన అట్రాసిటీ కేసుల పై సమీక్ష నిర్వహించారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని షెడ్యూల్డ్ కులాల వారు వారికి జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ పెట్టిన కేసులు పురోగతిలో జాప్యం జరుగుతుందని ఆర్.డి. ఓ ప్రశ్నించిన కుల సంఘాల నాయకులు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు. నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన అల్వాల్ మాజీ కౌన్సిలర్ కరంచంద్ పై జరిగిన దాడి కేసులో ఆధారాలు లేవని పోలీసులు కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేయగా, ఆర్.డి ఓ కేసును సివిల్ కోర్టుకు కేసును ప్రతిపాదించి, కమిషన్ ద్వారా అందవలసిన సహకారాన్ని అందిస్తామని అన్నారు, అదే విధంగా గత పది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న మరో దళిత మహిళ నిర్మల కు జరిగిన అన్యాయం పట్ల ఆర్.డి. ఓ.ను ప్రశ్నించిన దళిత సంఘాల నాయకులు కమిటీ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని, దళితులకు కుల ధ్రువీకరణ పత్రాలు జాప్యం లేకుండా అందించాలని మరియు ఆరవ మాలలకు కుల




ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడంతో సరైన విధానాన్ని అనుసరించి త్వరితగతిన కాస్ట్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని అరి.డి. ఓ గారిని కోరిన దళిత సంఘాల నాయకులు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, అశోక్, రాములు స్థానిక కుల సంఘాల నాయకులు, బి.ఆర్.ఎస్ నాయకులు, రావుల అంజయ్య, కరంచంద్, జగదీష్ గౌడ్ గంగాధరి కృష్ణ, గణేష్, శ్రీనివాస్, పరమేశ్, శోభన్, శరణ్ గిరి, నరేష్, నరసింహ, నర్సింగ్ రావు, రమేష్, సతీష్ ,దేవేందర్ అజిత్ సాయి , పద్మిని, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## కొలను హనుమంతరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పదవి కాలం 5 సం. పూర్తయిన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని, మర్యాద పూర్వకంగా కలిశారు. కొలను హనుమంత రెడ్డి తో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ని కలిసి శాల్వాతో సత్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్. ఈ కార్యక్రమంలో కో -ఆప్షన్ మెంబెర్ తలరి వీరేష్, శ్రీకాంత్ రెడ్డి, జగన్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సాయి, అంజనేయులు, వర్మ తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ



**మహేశ్వరం, జనవరి 27 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ హర్షగూడ గ్రామం పరిధిలోని జూనియర్ ఎన్టీఆర్ అభిమాని అధ్యక్షులు రామావత్ వీరేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఉప్ప సర్పంచ్ రవి నాయక్ చేతుల మీదగా యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు నాయకులు రూపొందించిన నూతన సంవత్సరం 20 25 క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నరేష్, రమేష్, శివ, చిట్టి, కృష్ణ గౌడ్, చిన్న, కళ్యాణ్,ఎం. వీరేష్, శ్రీనివాస్, అన్వేష్ అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత



**కొడంగల్, జనవరి 27 (నినాదం న్యూస్):** కొడంగల్ మండలం లోని అంగడిరాయిచూరు గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల అభివృద్ధి కోసం శాశ్వత విద్యానిధి కింద రూ"ఒక్కలక్ష విరాళం గా అందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ తెలిపారు. గ్రామానికి చెందిన అవుసుల వెంకటేశం 51 వేల రూపాయలు, ఏనుగుల ఆనందం (న్యాయవాది) తనవంతుగా 51వేల రూపాయలు పాఠశాల అభివృద్ధి కోసం విరాళం ఇచ్చినట్లు ఆయన అన్నారు. విరాళం అందించిన ఇద్దరినీ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## మచ్చ బొల్లారంలో రక్తదాన శిబిరం




**అల్వాల్, జనవరి 27 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలో రక్తదానం సేవా ట్రస్ట్. సేవా భారతి బొలారం గాంధీ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత నర్ల సురేష్ పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారికి నార్ల సురేష్ ప్రశంస పత్రం అందజేశారు. నర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. రక్త దానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడమే కాకుండా మన ఆరోగ్యం మెరుగుపడుతుంది రక్తదానం చేయటం వల్ల కొత్త రక్త కణాలు ఉత్పత్తి చెందుతాయి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది మానసికంగా సంతృప్తి చెందుతాము కొన్ని వ్యాధుల బారిన పడకుండా ఉంటామన్నారు. రక్తదానం చేయుటకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గాంధీ హాస్పిటల్ వైద్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, జనవరి 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన తలారి సంపత్ కు రూ.13,500/-, తాడుపర్తి శంకర్ కు రూ.60,00/-, వణుకూరు జ్యోతి కి రూ.30,000/-, వి.సత్యవతి కి రూ.60,000/-, సిహెచ్ నరసింహారెడ్డి కి రూ.50,000/-, రంగయ్య కు రూ.60,000/-, నారెడ్డి నరేందర్ రెడ్డి కి రూ. 27,500/- ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఈ ప్రజా పాలన ప్రభుత్వం సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, చాంద్ భాషా, సూర రవీందర్ గౌడ్, ప్రభు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పదవ తరగతి విద్యార్థినులకు అన్ అకాడమిక్ ఎడ్యుకేషన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. అందుకే మహిళలు చదువుల్లో రాణించాలన్నారు. బాలికలు విద్యార్థినులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు నేర్పించే ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థినులకు విద్యాబోధన చేసి సమర్థత, ఆత్మవిశ్వాసాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో వివరించారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థినులు ప్రతి స్పందించిన తీరును చూసి కలెక్టర్ వారిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అయిత సత్యనారాయణ చూపు సజీవం

- నేత్రదానంతో ఇద్దరికి చూపు
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
- నేత్రాలను సేకరించిన ఎల్‌వీపీ వరంగల్ టెక్నీషియన్ ప్రదీప్



**జమ్మికుంట, జనవరి27 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం నివాసి అయిన అయిత సత్యనారాయణ (62)గ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సదాశాయ ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , కుమారుడు కోడలు అయిత శివశంకర్ -రజితలకు, కూతురు అల్లుడు బెజగం ప్రగతి, మధుగార్లకు , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ , వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్ గార్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# గాంధీ కుటుంబంపై అవాకులు చవాకులు పేలితే నాలుక చీరేస్తాం

- సునీల్ రావు, గంగుల, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్
- బాధ్యతారహిత్యంగా మాట్లాడడం ఆయన హొదాను తగ్గించుకోవడమే..?
- గౌరవప్రదమైన హొదాలో ఉండి ఇలాంటి మాటలేనా మాట్లాడేది..?
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** వినయంలో నక్క , అవినీతిలో అనకొండ , వికాసం విషయంలో విషపురుగు , అభివృద్ధికి ఆటంకం అయినా ఐకాన్ ఫారామూష్ మేక వన్నె పులి సునీల్ రావు అని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. ఇలాంటి ఘనత వున్న సునీల్ రావును ఆలింగనం చేసుకొని బండి బరితెగించారని విమర్శించారు. సోమవారం వెలిచాల రాజేంద్రరావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలకు సునీల్ రావుకు గంగులకు జరిగిన పంపకాలు వారి నోటి నుండే వినే అవకాశం కల్పించినందుకు సునీల్ రావు కు ధన్యవాదాలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మధ్యలో మ్యాచ్ ఫిక్సింగ్ ల సినిమా తెరమీదకి తెచ్చినందుకు కోటి కృతజ్ఞతలు తెలిపారు. సునీల్ రావు, గంగుల అవినీతి పంపకాలు, దోపిడి మ్యాచ్ ఫిక్సింగ్ కేఎన్ఆర్ -(2 సీక్వెల్) లో సునీల్ రావు , గంగుల , బండి సంజయ్ ల మ్యాచ్ ఫిక్సింగులు అని ఆరోపించారు. అనకొండ తోడేలు, నక్క మూడు కలిసి సహవాసం చేస్తే ఏం జరుగుతుందో, ఎలా పీక్కుతున్నాయో ఎన్ని పంచాయతీలు వస్తాయో అదే ఈ సినిమా ద్వారా బయటపడిందన్నారు. ఈ నిజాయితీ ఏంది అనకొండ ను నేను ఎక్కడైనా మేయడం మింగేయడమే కదా నాకు తెలిసిన పని అన్నట్టు సునీల్ రావు ఆలోచన అని మండి పడ్డారు. నాకు నా వాటా అందేంతవరకు కరీంనగర్ తల్లినైన అమ్మకానికి పెట్టే వైఖరితో ఉన్న నేను అనకొండ నక్కతో పాటు తోడేలు కు కూడా వాటా అందాల్సిందే గంగుల అనుకుంటున్నాడని విమర్శించారు. మున్సిపల్ కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ బాధ్యతారహిత వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఒక రాష్ట్ర బీజేపీ శాఖ అధ్యక్షుడిగా పనిచేసి, రెండు సార్లు ఎంపీగా గెలిచిన వ్యక్తి మాట్లాడే మాటలా ఇవేనా అని ప్రశ్నించారు.

# నాణ్యతకు మరో పేరు అనూష్ నెయ్యి

- అనూష్ నెయ్యి లో ఎటువంటి హానికర పదార్థాలు లేవు..
- ధ్రువీకరించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు
- ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు లోబడే నెయ్యి తయారీ !




**జమ్మికుంట, జనవరి27 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలో తయారయ్యే అనూష్ నెయ్యిలో కల్తీలేదని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారు. హుజురాబాద్ లో తయారయ్యే అనూష్ నెయ్యి కేంద్రాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటీవల తనిఖీ చేసి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపించారని నిర్వాహకుడు సోమవారం తెలిపారు. అన్ని పరీక్షల అనంతరం నెయ్యిలో ఎటువంటి హానికర పదార్థాలు లేవని, హానికర ఫుడ్ కలర్ వినియోగించలేదని, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు లోబడే నెయ్యి తయారీ జరుగుతున్నట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా అనూష్ నెయ్యి యజమాని నాగేశ్వర్ రావు విలేకరులతో మాట్లాడుతూ.. గత ముప్పై సంవత్సరాలుగా వినియోగదారులకు నాణ్యమైన నెయ్యి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిజాయితీగా నెయ్యి తయారు చేస్తూ వినియోగదారులకు సరసమైన ధరలలో విక్రయిస్తున్న అనూష్ నెయ్యిపై గిట్టని వారు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఇంకోసారి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నాగేశ్వరావు హెచ్చరించారు. ఇప్పటికైనా కొందరు తమ నెయ్యి పై దుష్ప్రచారం మానుకోవాలని నాగేశ్వరరావు హితవు పలికారు.

# పేద ప్రజలకు అండగా ఆలయ ఫౌండేషన్ సేవలు

- నిరుపేద యువకుడికి జైపూర్ కృత్రిమ కాలు అమరిక
- ఆలయ పౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్



**జమ్మికుంట, జనవరి 27 (నినాదం న్యూస్) :** మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి మార్గదర్శకత్వంలో ఏర్పాటైన ఆలయ ఫౌండేషన్ పేద ప్రజలకు అండగా నిలిచి విస్తృత సేవలు అందిస్తుందని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదే గుణసాగర్ అన్నారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు బుర్ర అరుణ్ గౌడ్(22) ప్రమాదవశాత్తు తన ఎడమకాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అమర్చారు. వారి కుటుంబ సభ్యులు నరహరి ఐఏఎస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాడి గుణసాగర్ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

- విగ్రహాన్ని ఆవిష్కరించిన మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తీగల గుట్టపల్లి లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్నిసోమవారం రోజున మేయర్ సునీల్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ అభ్యున్నతి కోసం ఆలోచన చేసిన మహనీయుల్లో అంబేద్కర్ ఒకరన్నారు. దేశానికి అంబేద్కర్ చూపిన మార్గం,రాజ్యాంగం నేడు దిక్సూచిలా మారిందన్నారు. అంటరానితనం, కుల వివక్ష , స్వేచ్ఛ, సమానత్వం పై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. విగ్రవిష్కరణ కార్యక్రమ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండ సుమా రమణారెడ్డి, సతీష్ , దురిశెట్టి అనుప్, కాసర్ల ఆనంద్ బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కైలాస నవీన్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం తీగలగుట్టపల్లి నాయకులు జంగపెల్లి వినోద్ కుమార్ ,జకినపల్లి రాజు ,నెరవట్ల మధు ,నీరుకుల్ల మహేందర్,కన్నం నవీన్ , కొంకటి ప్రవీణ్ ,నీరుకుల్ల కళ్యాణ్ , జంగం వినయ్,ఆరెపల్లి సిద్ధార్థ్ లతోపాటు మాజీ సర్పంచ్ మల్లయ్య ,కవంపల్లి రవీందర్,నీరుకుల్ల అనిల్ కుమార్,అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు సుద్దాల లక్ష్మణ్ సముద్రాల అజయ్, జిల్లాఅధ్యక్షులు గొష్కి శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి గజ్జల ఆనందరావు రాష్ట్ర ప్రణాళిక టిఏవైఎస్ సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కంట్రోలర్‌గా ప్రశంసాపత్రం అందుకున్న పడాల రవీందర్ గౌడ్



**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు ఇచ్చే ఉత్తమ ఉద్యోగి అవార్డును అర్టీసీ కరీంనగర్ 1 డిపో లో కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్న పడాల రవీందర్ గౌడ్ ఉత్తమ కంట్రోలర్ గా అందుకున్నారు.. ఈ ప్రశంసా పత్రాన్ని రవీందర్ గౌడ్ డిపో మేనేజర్ విజయ మాధురి చేతుల మీదుగా అందుకున్నారు.
రవీందర్ ఎంపిక పట్ల డిపో సూపర్వైజర్ లు,, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# మేయర్ సునీల్ రావుపై విచారణ జరిపించాలి

- జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన బీఆర్ఎస్ కార్పొరేటర్స్




**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** కరీంనగర్ నగరపాలక సంస్థ అవినీతి అక్రమాలకు పాటుపడుతున్న, మేయర్ సునీల్ రావు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ తో కలిసి కలెక్టర్ కంప్లైంట్ చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కలెక్టర్ కు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అందరు గడిచిన ఐదు సంవత్స రాల నుండి అవినీతికి పాల్పడిన, మేయర్ సునీల్ రావు పై వెంటనే విచారణ జరిపించాలి. ఇలాంటి అవినీతి మేయర్ ను మేయర్ పదవి నుండి సస్పెండ్ చేయాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో ప్రధాని ఫోటో ఉండాల్సిందే

- ఆవాస్ యోజన రేషన్ కార్డులలో పిఎం ఫోటో పెట్టాల్సిందే
- బిజెపి నేతలు ఆకుల రాజేందర్ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట, జనవరి27 (నినాదం న్యూస్) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ ఫోటో లేక పోతే ఆందోళన తప్పదని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం కాలం గడిచిన తర్వాత కూడా వారు ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలు చేయకుండా , తెలంగాణకు కేంద్రం అనేక పథకాలు ఇస్తున్నప్పటికీ వాటిని కేంద్రం ఇస్తున్నట్లు చెప్పకుండా , కేవలం కాంగ్రెస్ పార్టీ సొంత డబ్బాతో కాలయాపన చేస్తున్నదని అన్నారు. ఇంతవరకు తెలంగాణలో కేంద్రం ఇచ్చే నిధులు కాకుండా వారు ఎలాంటి అభివృద్ధి చేయని ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో పాటు నూతన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ ఫోటో ను పెట్టి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేయాలని జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జమ్మికుంట మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ప్రాపుల్ దేశాయ్



**జమ్మికుంట, జనవరి27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ ప్రత్యేక అధికారిగా కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పారిశుద్ధ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పట్టణంలో ఖచ్చితంగా అవసరమైన వాటి కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందజేస్తానని వెల్లడించారు. ప్రత్యేక అధికారిగా వచ్చిన ప్రఫుల్ దేశాయికి మున్సిపల్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

# మృతి చెందిన వైశ్య కుటుంబానికి వాసవి క్లబ్ చేయూత

- పేద ఆర్య వైశ్యుల సంక్షేమమే వాసవి క్లబ్ లక్ష్యం
- ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకే వాసవి యూనివర్సల్ క్లబ్
- వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి






**జమ్మికుంట, జనవరి27 (నినాదం న్యూస్) :** నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్యవైశ్యుడు అయిత సత్యనారాయణ ఆదివారం గుండెపోటుతో మరణించగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను అందించి చాటుకుంది. ఆదివారం వీణవంకలో మృతి చెందిన అయిత సత్యనారాయణ వాసవి క్లబ్ లో సభ్యుడు గా ఉన్నాడని అతని మృతితో స్పందించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద 25 వేల రూపాయలు అందించడం జరిగిందని వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో దేశంలో ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నాయని నిస్వార్థంగా సేవ చేసేది మాత్రం ఒక వాసవి క్లబ్ మాత్రమే అని ఆమె తెలిపారు. వాసవి క్లబ్ లలో సభ్యుడుగా లేదా సభ్యురాలిగా ఉన్న ప్రతి వ్యక్తికి ఆపద సమయంలో క్లబ్ ఆదుకుంటుందని ఆమె అన్నారు. గతంలో వాసవి క్లబ్బుల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇప్పటికే లక్ష మంది సభ్యులతో ఉన్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్బుకు అదనంగా మరో లక్ష మందిని సభ్యులుగా చేర్పించాలని సంకల్పంతో మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో, ప్రపంచంలో ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా ఆర్యవైశ్య యూనివర్సల్ క్లబ్ లో సభ్యత్వం తీసుకుంటే సరిపోతుందని ఆమె తెలిపారు. కేవలం సంవత్సరానికి 360 రూపాయలు చెల్లించి వాసవి యూనివర్సల్ క్లబ్ లో సభ్యత్వం తీసుకుంటే భవిష్యత్తులో నిరుపేద ఆర్య వైశ్యుల పిల్లలకు స్కాలర్షిప్ లు అందిస్తామని వ్యాపారం చేసుకునే వారికి వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఉన్నత విద్య కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తామని వాసవి కుటుంబ సంరక్ష పథకం కింద చనిపోయిన వైశ్య కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యంగా నడుస్తున్న ఏకైక సంస్థ వాసవి క్లబ్ అని ఆమె సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రాజా భాస్కర్ అయితే రమాదేవి జోన్ చైర్పర్సన్ రామిడి శ్రీనివాస్ వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవకు అవార్డు



**జమ్మికుంట, జనవరి 27 (నినాదం న్యూస్) :** చందుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న కే శ్రీలతకు ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజున పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహజాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ స్ఫూర్తితో మరింత సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ, ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని ఆమె తెలిపారు.

# బీరువా వితరణ



**వెల్గటూర్, జనవరి27 (నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయితీ ఏ ఎన్ ఎం,ఆశా వర్కర్ల మందుల నిల్వ కోసం జే ఎమ్ ఆర్ ట్రస్ట్ నిర్వహకులు జీ రెడ్డి మహేందర్ రెడ్డి బీరువా బహుకరించారు. తమ సమస్య చెప్పగానే స్పందించి బీరువా అందజేయడం తో వైద్య సిబ్బంది లావణ్య,విజయ లక్ష్మి,ప్రమీల,కవిత సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లవ కుమార్,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,కార్యదర్శి గోమతి,మాజీ సర్పంచ్ లచ్చయ్య, ఏ ఎం సి డైరెక్టర్ శ్రీనివాస్,లింగయ్య,నరేష్,గురువయ్య,రాజయ్య, లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు. టుంబ సంరక్ష పథకం కింద చనిపోయిన వైశ్య కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యంగా నడుస్తున్న ఏకైక సంస్థ వాసవి క్లబ్ అని ఆమె సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రాజా భాస్కర్ అయితే రమాదేవి జోన్ చైర్పర్సన్ రామిడి శ్రీనివాస్ వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పారమిత స్కౌట్స్ ప్రదర్శన




**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మంకమ్మతోటలోని పారమిత స్కౌట్స్ గైడ్స్ తమ అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా అద్భుత ప్రదర్శన ఇచ్చిన పారమిత స్కౌట్స్, గైడ్స్ ని కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసా పత్రాలిచ్చి అభినందించారు. పారమిత పాఠశాలల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు అద్భుత ప్రదర్శన చే అందరిని ఆకట్టుకున్న స్కౌట్స్ గైడ్స్ ని ప్రత్యేకంగా అభినదించారు. పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, స్కౌట్స్ గైడ్ కెప్టెన్ రజిత అభినందించారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కరించడానికి ముందుకు వస్తున్న ఆశీర్వదించడి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కరీంనగర్ లో వివిధ పాఠశాలలను తిరుగుతూ ఉపాధ్యాయులను కలసి తనను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు ఇవ్వవలసిందిగ పట్టభద్రుల సమస్యలు తెలిసిన వాడిగా 22 సంవత్సరాలుగ ప్రజాసేవలో ఉన్నవాడిని ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు ఎమ్మెల్సీ ఎలక్షన్ వచ్చాయని ఇప్పుడు ఎంతో మంది వందల కోట్లు డబ్బులు ఖర్చుపెట్టి పెట్టి ముందుకు వస్తున్నారని అన్నారు నేను ఎప్పుడు ప్రజల్లో వుండే వాడినని ప్రజాసమస్యలపై పట్టభద్రుల సమస్యలపై పోరాడే దమ్ము ఉన్నవాడినని నాకు మీ మొదటి ప్రాధాన్యత ఓటువేసి అధికామెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బార్లీ నీళ్ళతో బాడీలో మిరాకిల్స్ !



మన శరీరానికి పోషకాలు అందించే వాటిలో సహజసిద్ధమైన ఔషధం లాంటిది బార్లీ. బార్లీ శరీరంలోని వేడిని తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది . ఇందులో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. బార్లీలో క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, రాగి, జింక్ వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. బార్లీ నీళ్ళతో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ బార్లీ గింజలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. మన శరీరంలో అధిక మొత్తంలో ఉన్న నీటిని బార్లీ గింజలు తొలగిస్తాయి. మనకు మూత్ర సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తాయి. బార్లీ గింజలను లేత గోధుమ వర్ణం వచ్చేవరకు వేయించుకొని పొడిచేసుకుని ఆ పొడిని మూడుకప్పుల నీళ్లలో రెండు చెంచాల మేర వేసి, ఉండలు కాకుండా కలిపి పది నిమిషాలు ఉడికించి చల్లార్చుకోవాలి. %జుఇజూవఠీం జఱవఎం టతీశీఎ జుఇజూశ్రీశీతీవ వీశీతీవ ాాశ్రీంశీ =ముఎ% సమంత… శోభిత… అక్కినేని కుటుంబానికి పెళ్లిళ్లు కలిసిరావడంలేదా? బార్లీ నీళ్ళతో ఈ రోగాలకు చెక్ ఆ నీళ్ళను వడగట్టుకుని అందులో పావు గ్లాసు పలుచని మజ్జిగ చిటికెడు ఉప్పుతో కలిపి తీసుకుంటే బార్లీ నీళ్లు చాలా ప్రయోజనాలను ఇస్తాయి. దయాబెటిస్ పేషెంట్లకు బార్లీ నీళ్లు ఒక వరం లాంటిదని చెప్పవచ్చు. బార్లీ నీళ్లు తాగిన వారికి షుగర్ కంట్రోల్ లోకి వస్తుంది. ఇక బార్లీ నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది . బార్లీ నీళ్ళు మంచి డిటాక్స్ డ్రింక్ బార్లీ నీళ్ళు మంచి డిటాక్స్ డ్రింక్ లాగా ఇది పనిచేస్తుంది. బార్లీ లోని యాంటీ ఆక్సిడెంట్లు అధిక బ్లడ్ షుగర్ లెవెల్స్ ను తగ్గిస్తాయి. అంతేకాదు బార్లీలో ఉండే టోకోఫెరోల్ అనే సమ్మేళనం మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ చేరకుండా రక్షణ నిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే శక్తి ఉన్న బార్లీ నీళ్ళకు బరువును తగ్గించే గుణం ఉంది. బార్లీ నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. బార్లీ నీళ్ళతో ఈ బెనిఫిట్స్ కూడా బార్లీ నీళ్లతో జీర్ణ క్రియ మెరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో బార్లీ నీళ్లు చాలా బాగా ఉపయోగపడతాయి. బార్లీ లోని పీచు పదార్థం జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.అన్ని విధాలా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తుంది.

# చెడు కొవ్వు కరగాలంటే...

అవని



బరువు తగ్గాలని భావించేవారు బరువు తగ్గటం కోసం ఏం తినాలి? ఏం తినకూడదు అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. ఇటీవల కాలంలో బరువు తగ్గటం కోసం చాలా మంది రకరకాల డైట్ లను ఫాలో చేస్తున్నారు. అయితే బరువు తగ్గాలంటే, సులభంగా బరువు తగ్గించే ఆహారాలను తినాలని కొందరు డైటీషియన్స్ చెప్తున్నారు. అయితే బరువుకు చెక్ పెట్టటంలో కొన్ని కూరగాయల పాత్ర చాలా ఉంటుందని అంటున్నారు.

**దోసకాయ**

దోసకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయాలలో ఫైబర్ అధికంగా ఉండటం కారణంగా ఇది బరువు తగ్గటానికి బాగా ఉపయోగపడుతుంది. దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన కడుపు నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది. దోసకాయలు ఆకలిని తగ్గిస్తాయి. ఇవి మన బరువును నియంత్రణలో ఉంచుతాయి.

**సొరకాయ**

సొరకాయలో కూడా బరువును తగ్గించే బోలెడు పోషకాలు ఉంటాయి. సొరకాయలో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. సొరకాయను కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. సొరకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువ.. ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. దీంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది.

**పుచ్చకాయ**

పుచ్చకాయ బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చాకాయలో కూడా వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీనిలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి.పుచ్చకాయలో విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇది జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది.పుచ్చకాయ గింజల్లో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో పాటు బోలెడు పోషకాలు ఉంటాయి. ఇవి కడుపు నిండుగా ఉండేందుకు, ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా ఇవి మన బరువును తగ్గిస్తాయి.

**గుమ్మడికాయ**

గుమ్మడికాయలో చాలా తక్కువ క్యాలరీలు ఉంటాయి గుమ్మడికాయ మన బరువు తగ్గడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది ఇందులో ఫైబర్ నీరు అధికంగా ఉండడం వల్ల మన కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది గుమ్మడికాయను ఆహారంలో భాగంగా చేసుకుంటే కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇది మన బరువును తగ్గించడానికి దోహదం చేస్తుంది.

**వీటితో కూడా బరువు తగ్గొచ్చు**

ఇక ఇవి మాత్రమే కాదు బ్రోకలీ, క్యాబేజ్, క్యాలీ ఫ్లవర్, పాలకూర, పుట్ట గొడుగులు కూడా మన ఆకలిని తగ్గించి మనం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి.



# ఆలివ్ ఆయిల్ వాడుతున్నారా?



ఆలివ్ ఆయిల్ అనేది ఆలివ్ పండ్ల నుండి తీయబడిన ఒక రకమైన వంట నూనె. ఇది మధ్యధరా ప్రాంతంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆలివ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను చేకూరుస్తుంది, కానీ కొన్ని సందర్భాల్లో ఇది దుష్ప్రభావాలను కూడా కలిగిస్తుంది. ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా లేదా తప్పుగా తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను కలిగిస్తుంది. ప్రతి రోజూ ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం..

**1. అలర్జీ ప్రతిచర్యలు:**

కొంతమందికి ఆలివ్ ఆయిల్‌కు అలర్జీ ఉండవచ్చు. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, దురద, ఎరుపుదనం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఒకవేళ మీకు ఆలివ్ ఆయిల్ తీసుకున్న తర్వాత ఇలాంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే దానిని తీసుకోవడం ఆపేసి వైద్యుని సంప్రదించాలి.

**2. జీర్ణ సమస్యలు:**

ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు కలుగుతాయి. ఆలివ్ ఆయిల్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి, జీర్ణ సమస్యలు ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది.

**3. చర్మ సమస్యలు:**

ఆలివ్ ఆయిల్ అన్ని రకాల చర్మాలకు సరిపోదు. ముఖ్యంగా జిడ్డు చర్మం కలిగినవారు ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా వాడటం వల్ల మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఆలివ్ ఆయిల్‌లో ఒలియిక్ యాసిడ్ ఉంటుంది, ఇది చర్మం యొక్క సహజ నూనెలను తొలగించగలదు, దీనివల్ల చర్మం పొడిబారవచ్చు. కాబట్టి, మీ చర్మ తత్వాన్ని బట్టి ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం మంచిది.

**4. బరువు పెరగడం:**

ఆలివ్ ఆయిల్‌లో కేలరీలు ఎక్కువ. ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్‌లో దాదాపు 120 కేలరీలు ఉంటాయి. కాబట్టి, ఎక్కువగా ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలనుకునేవారు ఆలివ్ ఆయిల్‌ను తక్కువ మోతాదులో తీసుకోవాలి.

**5. రక్తపోటు తగ్గడం:**

ఆలివ్ ఆయిల్ రక్తపోటును తగ్గిస్తుంది. ఇది ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, ఇప్పటికే తక్కువ రక్తపోటు ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు.

## మార్కెట్

### గతంతో పోలిస్తే ఇప్పుడు క్రెడిట్ కార్డులు తేలికగా లభ్యం

2019 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకూ గత ఐదేండ్లలో కస్టమర్లు క్రెడిట్ కార్డులు తెగ తీసుకుంటున్నారు. ఐదేండ్లలో రెండింతలకు పైగా క్రెడిట్ కార్డులు జారీ అయ్యాయి. అదే సమయంలో సేవింగ్స్ ఖాతాతో అనుసంధానమైన డెబిట్ కార్డులు మాత్రం స్థిరంగా ఉన్నాయని ఆర్బీఐ సోమవారం జారీ చేసిన నివేదికలో తెలిపింది. అదే సమయంలో గత దశాబ్ద కాలంలో డిజిటల్ చెల్లింపులు అసాధారణ రీతిలో వృద్ధి చెందాయని పేర్కొంది. 2019డిసెంబర్‌లో 5.53 క్రెడిట్ కార్డులు జారీ అయితే గతేడాది డిసెంబర్ వరకూ రెండింతలకు పైగా అంటే 10.80 కోట్ల క్రెడిట్ కార్డులు వాడకంలోకి వచ్చాయి. 2013 నుంచి గత దశాబ్ద కాలంలో రూ.772 లక్షల కోట్ల విలువైన 222 కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిగాయి. 2013తో పోలిస్తే 2024 నాటికి పరిమాణం రీత్యా 94 రెట్లు, విలువ రీత్యా 3.5 రెట్ల డిజిటల్ లావాదేవీలు నమోదయ్యాయి. 2024లో 20,787 కోట్ల ట్రాన్సాక్షన్స్ జరిగితే వాటి విలువ రూ.2,758 కోట్లు.గత ఐదేండ్లలోనే డిజిటల్ లావాదేవీలు పరిమాణం రూపంలో 6.7 రెట్లు, విలువ రూపంలో 1.6 రెట్లు పెరిగాయి.2019 డిసెంబర్ నుంచి గతేడాది డిసెంబర్ వరకూ డెబిట్ కార్డులు స్వల్పంగా 80.53 కోట్ల నుంచి 99.09 కోట్లకు పెరిగాయి.

# టైంలో నిర్మలమ్మ.. పదాల్లో మన్మోహన్ ఫస్ట్



కేంద్ర బడ్జెట్ స్పీచ్‌ల తీరిలా.. ప్రతియేటా కేంద్ర ఆర్థిక మంత్రి వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశ పెడతారు. బడ్జెట్‌లో ముఖ్యాంశాలతో స్పీచ్ కూడా ఇస్తారు. అందరికంటే ఎక్కువగా 2:40 గంటల సేపు స్పీచ్ ఇచ్చి తన రికార్డునే నిర్మలా సీతారామన్ బ్రేక్ చేస్తే.. మన్మోహన్ సింగ్ 1991లో అత్యధిక పదాలతో బడ్జెట్ ప్రసంగంతో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరా (2025-26)నికి వార్షిక బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు సిద్ధమయ్యారు. ప్రతియేటా ఆర్థిక మంత్రులు బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తూ ముఖ్యాంశాలతో ప్రసంగిస్తారు. హీరూభాయి పటేల్ నుంచి నిర్మలా సీతారామన్ వరకూ ప్రతి ఆర్థిక మంత్రి తమదైన శైలిలో బడ్జెట్ ప్రసంగాలు చేస్తారు.

**సొంత రికార్డునే బ్రేక్ చేసిన నిర్మలమ్మ**

ఒక తాత్కాలిక బడ్జెట్, ఏడు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పించే బడ్జెట్ ఎనిమిదవది కానున్నది. గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను సమర్పించిన నిర్మలమ్మ.. కేవలం 60 నిమిషాల్లోనే తన బడ్జెట్ ప్రసంగం ముగించారు. ఇదే నిర్మలా సీతారామన్ 2020లో తన బడ్జెట్ ప్రసంగాన్ని పూర్తి చేయడానికి తన పాత రికార్డునే బ్రేక్ చేశారు. 2020లో నిర్మలా సీతారామన్ 2:42 గంటల పాటు బడ్జెట్ స్పీచ్ ఇచ్చారు. భారత దేశ చరిత్రలోనే ఇదే అతిపెద్ద బడ్జెట్ స్పీచ్‌గా నిలిచిపోయింది.

2019లో భారత్ ఆర్థిక చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోనున్నది. తొలిసారి పూర్తిస్థాయి మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పించారు. వచ్చే దశాబ్ది కోసం పది సూత్రాల పథకంతోపాటు ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు లబ్ధి చేకూరుస్తూ బడ్జెట్ రూపొందించారు. 2019లో 2:17గంటల్లో ఆమె బడ్జెట్ స్పీచ్ పూర్తి చేశారు.

**ఐటీఆర్ ఈ-ఫైలింగ్ తెచ్చిన జశ్వంత్ సింగ్**

అటల్ బీహారీ వాజ్‌పేయి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 2003లో అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి జశ్వంత్ సింగ్.. ఐటీఆర్ ఫైలింగ్‌లో ఈ-ఫైలింగ్ విధానం తెచ్చారు. విశ్వజనీన ఆరోగ్య బీమా పథకం ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్ డ్యూటీ తగ్గించారు. జస్వంత్ సింగ్ తన బడ్జెట్ ప్రసంగం 2:10 గంటల్లో పూర్తి చేశారు.

**జైట్లీ హయాంలో రూ.2.5 లక్షలకు ఐటీ మినహాయింపు పెంపు**

కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 2014లో ఆర్థిక మంత్రిగా అరుణ్ జైట్లీ ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు పెంచారు. అలాగే రక్షణ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ)లను 49 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. జైట్లీ తన బడ్జెట్ స్పీచ్ 2:10 గంటల్లో ముగించారు.

**పొడవైన మన్మోహన్ సంస్కరణల బడ్జెట్**


ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి జాతి రూపురేఖలను మార్చడంలో కీలక పాత్ర పోషించిన సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్..1991లో పీవీ నర్సింహారావు క్యాబినెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేశారు. ఆర్థికంగా దేశ దిశ దశలను మార్చేసిన మన్మోహన్ సింగ్.. 1991 జూలై 24న తన తొలి బడ్జెట్ ప్రసంగం 18,700 పదాలతో పూర్తి చేశారు. మన్మోహన్ సింగ్ తర్వాత 18,604 పదాలతో సుదీర్ఘ బడ్జెట్ స్పీచ్ ఇచ్చిన వారిలో అరుణ్ జైట్లీ రెండో వారు. 1977లో ఆర్థిక మంత్రిగా హీరూభాయి ఎం పటేల్ కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించారు. కేవలం 800 పదాలతోనే బడ్జెట్ స్పీచ్ పూర్తి చేశారు.

## ఎనిమిది రోజుల

# పరుగులకు బ్రేక్..

**-జీవిత కాల గరిష్టం నుంచి దిగొచ్చిన బంగారం..**

**-రూ.92 వేలకు వెండి..!**



అంతర్జాతీయ బలహీనతల నేపథ్యంలో సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 తగ్గి, రూ.83,000లకు చేరుకుంది. జాతీయ, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులతో ఎనిమిది రోజులుగా దూసుకెళ్తున్న బంగారం ధరలకు సోమవారం బ్రేక్ పడింది. అంతర్జాతీయ బలహీనతల నేపథ్యంలో సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 తగ్గి, రికార్డు గరిష్టం నుంచి దిగి వచ్చింది. 2025లో తొలిసారి సమావేశమై యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ)లు వడ్డీరేట్లపై బుధవారం ప్రకటన చేయనున్నాయి. ఈసీబీ, యూఎస్ ఫెడ్ రిజర్వ్‌లను నిర్ణయాన్ని బట్టి గురువారం బంగారం రేట్లలో మార్పులు జరుగవచ్చు.శుక్రవారం తులం బంగారం (99.9శాతం స్వచ్ఛత) ధర రూ.200 వృద్ధితో రూ.83,100 పలికి జీవిత కాల గరిష్టానికి చేరుకుంది. సోమవారం రూ.100 తగ్గడంతో పది గ్రాముల బంగారం ధర రూ.83,000 వద్ద స్థిర పడింది. సోమవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 తగ్గి రూ.82,600 లకు చేరుకుంది. శుక్రవారం రూ.82,700 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.2,000 పతనమై రూ.92,000 లకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది.మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.4 తగ్గి రూ.80,022 వద్ద ముగిసింది. శుక్రవారం రూ. 80,312లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమొడిటీ అండ్ కరెన్సీ వైస్‌ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది స్పందిస్తూ 'బంగారంపై ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపవచ్చు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయాన్ని బట్టి బంగారం ధరలు ఖరారవుతాయని' అన్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం తర్వాత తులం బంగారం ధర రూ. 79,000 %-% రూ.80,600 మధ్య తచ్చాడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.509 తగ్గి రూ.91,090 లకు చేరుకుంది. గ్లోబల్ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 4.40 డాలర్ల పతనంతో 2,802.20 డాలర్ల వద్ద స్థిర పడింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పతనమై 30.94 డాలర్ల వద్ద నిలిచింది.

## మహా కుంభమేళాకు వెలుతున్నారా..

# విమాన టికెట్ల ధరలతో తడిసిమోపెడు

### తగ్గింపుపై డీజీసీఏ ఫోకస్..!






ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా జోరుగా సాగుతోంది. సిద్ధులు, సన్యాసులు మొదలు వివిధ రంగాల ప్రముఖుల వరకూ ప్రతి ఒక్కరూ ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన టికెట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో కేంద్ర పౌర విమానయానశాఖ అప్రమత్తమైంది. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనేందుకు ముందుకు వస్తున్న ప్రయాణికుల నుంచి ఇబ్బడిముబ్బడిగా టికెట్ల ధరలు పెంచేసి ఎయిర్‌లైన్స్ సొమ్ము చేసుకుంటున్నాయి.ఫిబ్రవరి 26 వరకూ మహా కుంభమేళా జరుగనున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన సర్వీసులు కూడా పెరుగుతాయి. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థల ప్రతినిధులతో పౌర విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ గత వారం సమావేశమై అదనపు విమాన సర్వీసులు నడపాలని కోరింది. టికెట్ల ధరలు తగ్గించాలని అభ్యర్థించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం నేరుగా విమాన టికెట్ల ధరలను డీజీసీఏ నియంత్రించలేదు.ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు 132 విమాన సర్వీసులతో నెలవారీగా 80 వేల మంది ప్రయాణికులను తరలిస్తున్నాయి. గతేడాది ఎనిమిది నగరాల నుంచి విమానాలు ప్రయాగ్‌రాజ్‌కు నడిస్తే, ప్రస్తుతం 17 నగరాల నుంచి నేరుగా ప్రయాగ్‌రాజ్‌కు వెళు తున్నాయి. ప్రత్యక్షంగా, కనెక్టింగ్ విమాన సర్వీసులు 26 నగరాలను అనుసంధానించాయి. శ్రీనగర్, విశాఖపట్నం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రయాగ్ రాజ్‌కు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. వచ్చే నెలలో మహా శివరాత్రి నేపథ్యంలో భారీ సంఖ్యలో యాత్రికులు మహా కుంభమేళాకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**సుల్తానాబాద్, జనవరి 27 (నినాదం న్యూస్):** జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ క లెక్టర్ అభినందించారు.సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ఇండి యన్ పబ్లిక్ స్కూల్ లో ఏడవ తర గతి చదువుతున్న సంప్రీత్, కోచ్ సత్యనారాయ ణ, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఎంఈఓ రాజయ్య లు జి ల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల హైదరాబాదులో తెలంగాణ రా ష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్ర తిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యాదని, జాతీయస్థాయి పోటీలుఫిబ్రవరి4 నుం డి 7వ తేదీ వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొం టారని కోచ్ సత్యనారాయణ తెలిపారు. కలెక్టర్ విద్యార్థిని,ప్రిన్సిపల్ కృష్ణప్రియ,కోచ్ సత్యనారా యణను అభినందించి శాలువాతో సన్మానించా రు.విద్యార్థి జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.

## ఎన్టీపీసీ పట్టణ బంద్ ను విజయవంతం చేయండీ

- ఎన్టీపీసీ యాజమాన్యం భూనిర్వసితుల జీవితాలను చీకటిమయం చేసింది
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని జనవరి 27 (నినాదం న్యూస్):** ఎన్టీపీసీ విస్తరణకు భూములను త్యాగం చేసిన భూ నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే ఎన్టీపీసీ యాజమాన్యం అభిప్రాయ సేకరణ చేపట్టాలని 28 న ఎన్ టి పీ సి బందు ప్రజలందరు విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ప్రజలను కోరారు.భూ నిర్వాసితుల నష్టపరిహారం చెల్లించిన తర్వాతే అభిప్రాయ సేజరణ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఎన్టీపీసీ లో ముఖ్య భూమిక పోషించిన కాంట్రాక్టు కార్మికులను ఎన్టీపీసీ యాజమాన్యం విస్మరించిందని కార్మికుల పిల్లలకు మేరుగైనా విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రామ గుండంలోని ఎన్టీ పీసీ విద్యుత్ ప్రాజెక్ట్ దేశానికి వెలుగులు అంది స్తున్నా.. నిర్వాసి తుల కుటుంబాలు చీకట్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, తెలంగాణ స్టేజ్-2లో చేపట్టే 2,400 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం కాలుష్యంగా మారుతుందన్నారు. విలువైన భూములు అందిస్తున్న నిర్వాసితులకు ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభావిత, పునరావాస ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి, మౌలిక వస తులు కల్పించాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు కార్పొ రేట్ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి ఉచిత వైద్యం అందించాలని డిమాం డ్ చేశారు. యాష్పాండ్ నిర్మాణం కోసం 600 ఎకరాలను సేకరించేందుకు ఈనెల 28న ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోందని, అంతకుముందుగానే నిర్వాసితులకు కల్పించే ప్రయోజనాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుందనపల్లి, మల్యాలపల్లె, అక్బర్నగర్, బద్రిపల్లె, మొఘల్పహాడ్, మాతంగి కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. లేకుంటే ప్రజాభిప్రాయ సేకరణను బీఆర్ఎ స్ ఆధ్వర్యంలో అడ్డుకుం టామని హెచ్చరించారు.

## నేతకాని సంఘ భవనం నిర్మించి ఇవ్వాలని ప్రజావాణిలో వినతి



**పెద్దపల్లి, జనవరి 27(నినాదం న్యూస్):** నేతకాని కులస్తులకు రెండు ఎకరాల స్థలంలో నేతకాని సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నేతకాని కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ నేతకాని సమాజం రామగుండం కార్పొరేషన్ పరిధిలో పదివేల మందికి పైగా ఉన్నారని, ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందలేదని తెలిపారు.అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేతకాని కులస్తులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం నిర్వహించే ప్రజాసంఘాల కార్యక్రమాల్లో నేతకాని కులస్తులను కూడా భాగస్వాములు చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నుంచి ఇచ్చినట్లే నేతకాని కులానికి కూడా సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, నేతకాని సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్, కామెర పద్మ, దుర్గం చిన్నక్క, మాదాసు సుధాకర్, బండారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...!!!



**గోదావరిఖని జనవరి 27 ( నినాదం న్యూస్ ):** రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ రాయలింగు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శంకర్ రావులు ఉన్నారు.


## సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని వినతి



**సుల్తానాబాద్, జనవరి 27 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏకికృత పెన్షన్ స్కీం యుపిఎస్ అమలు చేయాలని నిర్దేశించిన సంద ర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ పథ కం వైపు వెళ్లకుండా సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్ష న్ పథకం ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయా లని ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత కల్పించాల ని కోరుతూ సుల్తానాబాద్ తాహసిల్దార్ కు పి ఆర్ టి యు టి ఎస్ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూని యన్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు వై, మ హేశ్వర్ ప్రధాన కార్యదర్శి కే కోటేశ్వరరావు, ఉపా ధ్యాయులు వినతి పత్రం సమర్పించారు. ఈ కా ర్యక్రమంలో వై, మహేశ్వర్ కే, కోటేశ్వరరావు ఉపా ధ్యాయులు ఉన్నారు.

# పురపాలక పగ్గాలు ప్రత్యేక అధికారుల చేతుల్లోకి

- పురపాలక పదవి కాలం ముగింపు...
- ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశం...?




**కోదాడ,జనవరి 26 (నినాదం న్యూస్):** గ్రామ పంచాయతీల, ఎంపీటీసీలు, జెడ్పిటీసీల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగియగా ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలము 2024 జులై మూడున, జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం జూలై 4న ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన లోకి మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు వెళ్లాయి. నేటికీ ప్రత్యేక అధికారుల పాలన లో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తు లు కొనసాగుతున్నాయి.కుల గణన కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వము జాప్యం చేస్తుంది. ప్రస్తుతం కుల గణన పూర్తయింది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీల చైర్ పర్సన్ లు, కౌన్సిలర్స్ పదవీ కాల ము ఈనెల 26 తో ముగిసింది. వారు కూడా మాజీలుగా మారారు.

**పురపాలక పదవీకాలం ముగింపు**

ప్రభుత్వము మున్సిపాలిటీలను సైతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగించేందుకు ఆదివారం ప్రభుత్వం జీవో జారీ చేసింది.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 పురపాలక సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు పురపాలక సంఘాలు ఉన్నాయి. 19 మంది చైర్ పర్సన్స్ 19 మంది వైస్ చైర్మన్లు 416 మంది కౌన్సిలర్లు ఉమ్మడి జిల్లాలో ఉన్నారు. వీరంతా మాజీలు మారారు యాదాద్రి భువనగిరి జిల్లాలో 104 మంది కౌన్సిలర్లు, నల్లగొండ జిల్లాలో 171 మంది కౌన్సిలర్లు, సూర్యాపేట జిల్లాలో 141 మంది కౌన్సిలర్లు ఉన్నారు. . పలుచోట్ల అభివృద్ధిపై కౌన్సిలర్లు ఆందోళనలు చేపట్టిన సంగతి సమస్యలపై అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘాల కార్యాలయాల్లో చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పురపాలక సంఘాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారు. పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లోఉన్నాయి. పదవి కాలము ముగియడంతో చైర్మన్లు, కౌన్సిలర్లు బిల్లులు వస్తాయా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు కూడా చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఎప్పుడు వస్తాయో అనే ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగే లోపే బిల్లులు మంజూరు చేస్తే తమ ఇబ్బందులు తొలుగుతాయని అంటున్నారు. లేకపోతే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సంవత్సర కాలంగా మండల పరిషత్, జిల్లా పరిషత్, పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 మంది ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, 31 జడ్పిటిసిలు, 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించిన తర్వాతే ప్రభుత్వము మున్సి పాలిటీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఈలోపు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించనున్నారు.

కోదాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా డిప్యూటీ కలెక్టర్... కోదాడ మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా సూర్యాపేట జిల్లా డిప్యూటీ కలెక్టర్ పి. రాంబాబు ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కోదాడ పట్టణం అభివృద్ధికి ప్రజలు అధికారులు సహకరించాలని కోరారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ రాంబాబుకు పలువురు అధికారులు వివిధ రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దు

- విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన
- విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన అవసరం
- ట్రాఫిక్ సీ.ఐ.అనిల్‌కుమార్



**పెద్దపల్లి, జనవరి 27(నినాదం న్యూస్):** నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని,విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ సీ.ఐ.అనిల్ కుమార్ తెలిపారు.సోమవారం రోడ్డు భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని ఐ.టి.ఐ.కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ సీ.ఐ. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు.అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉందని,ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యపకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ జెండా కార్మికులకు అండ : ఐలి శ్రీనివాస్



ఆర్జీ టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ వేడుకలకు వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం సింగరేణిలో ఆవిర్భవించినప్పటి నుంచి కార్మికుల పక్షాన నిలబడుతూ అనేక హక్కులు సాధించడం జరిగిందని అందులో భాగంగానే యువత సింగరేణిలో అధిక సంఖ్యలో కనబడుతున్నారని సింగరేణిలో సంఘం గెలిచిన తర్వాత లికారుణ్య నియామకాల ద్వారా సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు. జాతీయ కార్మిక సంఘాల వల్ల నిలిచిపోయిన 3400 పెండింగ్ ఉద్యోగాలు డిపెండెంట్లకు ఒకే దఫాలో ఉద్యోగాలు.
2 అదనపు పీహెచ్‌డీలు (1) అంబేద్కర్ జయంతి, (2) సంక్రాంతి/ రంజాన్/క్రిస్మస్ ఇవ్వడం. పది లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు.గని ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి 20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్.తెలంగాణ ఇంక్రిమెంట్, అండర్ గ్రౌండ్ కార్మికులకి యూనిఫామ్ 16 నుండి 32 శాతానికి లాభాల వాటా పెంపు.
కోల్ ఇండియాలో లేని విధంగా సింగరేణిలో మహిళలకి డిపెండెంట్ ఉద్యోగాలలో అవకాశం.్న మహిళా కార్మికులకి చైల్డ్ కేర్ లీవ్ 2 సంవత్సరాలు ఇప్పించడం.వికలాంగులకి సర్ఫేస్లో ఉద్యోగం ఇచ్చే ఏర్పాటు.600 మంది డిస్మిస్ కార్మికులను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవడం.్న సకలజనుల సమ్మే కాలపు వేతనాలు చెల్లించడం.లికార్మికుడి బిడ్డకు ఉచితంగా రెండోవ కాన్పు చేయించడం ఇలా చెప్పుకుంటూ పోతే కోల్ ఇండియా కంటే అదనంగా 20 హక్కుల తో పాటు 80 కి పైగా కొత్త హక్కులను కార్మికుల పక్షాన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సాధించడం జరిగిందని తెలియజేశారు.

## రక్త దానం చేయండి.. ప్రాణదాతలు కండి

- పెద్దపల్లి సీ.ఐ, ప్రవీణ్‌కుమార్



రక్త దానం చేసి ప్రణదాతలుగా నిలువాలని పెద్దపల్లి సీ.ఐ.ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం రక్తదాన శిబిరంలో 30 మంది రక్తదాతలు రక్తాన్ని ఇచ్చారని తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సావాలలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో హెచ్.కే.ఆర్.రోడ్ వేస్, ఫెయిర్ వేస్ నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని పెద్దపల్లి సీ.ఐ.ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బసంత్ నగర్ టోల్ ప్లాజా ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో టోల్ ప్లాజా సిబ్బంది 30 మంది ఇవ్వడం చేశారని, రక్త దానం చేయడంతో ఒకరీ ప్రాణాలు కాపాడిన వార మవుతామని అన్నారు.రక్త దానం చేసిన వారందరినీ సీ.ఐ.అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చెర్మన్ కావేటి రాజగోపాల్,ఈ.సీ. మెంబర్ ఎరబాట్టి వెంకటేశ్వర్ రావు, బసంత్ నగర్ ఎస్సై స్వామి,టోల్ ప్లాజా మేనేజర్ కన్నారావు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్):** పోలీసులు క్రమశిక్షణ కలిగి అంకితభావంతో విధులు నిర్వహించాలని నస్పూర్ ఎస్సై సుగుణాకర్ పేర్కొన్నారు. సోమవారం 20 మంది శిక్షణ ఎస్ఐలు పోలీస్ స్టేషన్ రాగా వారికి రికార్డుల పనితీరు, కేసుల పరిష్కారం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ భద్రత కోసం పనిచేయాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చేలా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ సమావేశ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ...!



**గోదావరిఖని జనవరి 27 (నినాదం న్యూస్):** జనవరి 28 వ తేదీన జిల్లా పరిషత్ పాఠశాల జ్యోతి నగర్, ఎన్టిపిసి లో జరిగే ఎన్ టి పి సి నూతన 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం కార్యక్రమం కోసం ఏర్పాట్ల ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ తో కలిసి సభ వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, వి ఐ పి , జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడ ఎక్కడా బ్యారికేటింగ్ ఏర్పాట్లు, సమావేశం కు వచ్చే వారికోసం ఏర్పాటు చేసిన భోజనాలు ఏర్పాటు ప్రదేశంను, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించి, పలు ప్రాంతాల నుండి సమావేశం కు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సమావేశం సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏ సిపి ఎం రమేష్, ట్రాఫిక్ ఏసీపీ జాడి నరసింహులు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్ టి పి సి ఎస్ ఐ లు ఉదయ్ కిరణ్, మానస పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



**మంథని జనవరి 27 (నినాదం న్యూస్):** మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు అందుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ సౌత్ ఇండియా డిప్యూటీ మేనేజర్ టి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉషా కంపెనీ సి.ఎస్.ఆర్ ప్రోగ్రాం ద్వారా 13 లక్షల మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామని ఎంతోమంది కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం.ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆయన కోరారు. మంథనిలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో 15 మందికి శిక్షణ ఇప్పించి ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా డాక్టర్ వల్లూరి ప్రభాకర్, మేకల మల్లేశం, ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ఎంఈఓ పై ఫిర్యాదు

**మంథని జనవరి 27( నినాదం న్యూస్):** ముత్తారం మండల ఎంఈవో, అదవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పై సోమవారం జిల్లా విద్య శాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్ల బాలాజీ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని అడవి శ్రీరాంపూర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి పై మాట్లాడుతూ ఈ పాఠశాలలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడంతో మార్పు జరిగిందని మండల అధ్యక్షుడు మాట్లాడితే బదులుగా ఈ పాఠశాలలో జరిగినటువంటి మార్పు ప్రభుత్వ నిధులతో మార్పు జరగలేదని ఇక్కడ ఉన్నటువంటి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మార్పు చేసిందని అన్నారని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన ఎంఈవో పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అర్జీలతో వచ్చాం..ఆదుకోండి ప్రజావాణికి వినతుల వెల్లువ

### సత్వరమే పరిష్కారం చూపాలి కలెక్టర్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 27(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు స్పందించి సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ దరఖాస్తు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పేర్కొన్నారు. అంతేకాక పెండింగ్ లో ఉన్న వాటిని కూడా పరిశీలించి త్వరగా పరిష్క రించాలని ఆదేశించారు.

**సదరం సర్టిఫికెట్ ఇప్పించండి..**

నాకు గతంలో సదరం సర్టిఫికెట్ ఉండేది. రెండు నెలల కిందట పోయింది. దీంతో నాకు అధికారులు పింఛను ఇవ్వడం నిలిపి చేశారు. నాకు సదరం సర్టిఫికెట్ ఇప్పించి, పింఛన్ వచ్చేలా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలి.

–రాజభాను, బూడిద గూడెం, మందమర్రి

# మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

- ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహణ
- మేడ్చల్ జిల్లా లో పరీక్షలకు అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు



**మేడ్చల్ ప్రతినిధి, జనవరి27 (నినాదం న్యూస్) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొత్తం 1,26,423 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మార్చి 5 వ తేదీ నుంచి మార్చి 25వ తేదీ వరకు జరగనున్న పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తన ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రెండు సెషన్లలో మూడు స్పెల్లో జరుగుతాయని దీనికి గాను జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 62829 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1278 మంది. మొత్తం 64107 మంది పరీక్షలు రాస్తారని అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్లో 61286 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,030 మొత్తం 62,316 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జనరల్ విభాగానికి సంబంధించి మొత్తం 1,24,115 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో మొత్తం 2,308 మంది మొత్తంగా 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా 150 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల నుండి జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని, ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, కళాశాలల ప్రినిసిపల్స్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అక్రమంగా చేర్చుకున్న ఓటును తొలగించాలి

- ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ప్రేమ్ నగర్ గ్రామానికి చెందిన వ్యక్తి పెగడపల్లి గ్రామ పంచాయతీలో అక్రమంగా చేర్చుకున్న ఓటును తొలగించాలని సోమవారం ప్రజావాణిలో మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని ప్రేమ్ నగర్ కు చెందిన జాటోత్ వంశీరాజ్ అధికార పార్టీ అండదండతో తన ఓటును పెగడపల్లి ఓటర్ లిస్టులో అక్రమంగా చేర్చుకున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయగా అందులో భాగంగా ప్రేమ్ నగర్ - మామిడిగూడెం తండాలను కలుపుతూ పంచాయతీ ఏర్పాటు చేశారు. 2019లో స్థానిక ఎన్నికల్లో ముకులోత్ రమ్య భర్త జాటోత్ వంశీ రాజ్, అనే ఓటరు సర్పంచ్ గా పోటీ చేసి ప్రత్యర్థి పై ఒక్క ఓటుతో గెలిచారు. ఐదు సంవత్సరాల పరిపాలన అనంతరం ముసాయిదా ఓట్ల సవరణలో భాగంగా మామిడిగూడెం మొత్తం ఓట్లు 27 ప్రేమ్ నగర్ గ్రామ పంచాయతీలో ఉన్నాయి. అందులో నుండి ఒక జాటోత్ వంశిరాజ్ అనే ఓటు దారుడు తమ యొక్క అధికార పార్టీ అండదండలతో మంత్రి పేరుతో అధికారులను బెదిరించి ఓటును పెగడపల్లి గ్రామ పంచాయతీలో నమోదు చేయించుకున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. వంశిరాజ్ భార్య 2019 నుండి 2024 వరకు సర్పంచ్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం భార్య ప్రేమ్ నగర్ సర్పంచ్ కి పోటీకి సిద్ధంగా ఉండగా , జటోత్ వంశీ రాజ్ మాత్రం అధికార పార్టీ బలంతో ఓటును మార్చుకొని పెగడపల్లిలో లబ్ధి పొందాలని కుట్ర పన్నుతున్నాడని తెలిపారు. అక్రమంగా చేర్చుకున్న ఓటును అధికారులు విచారణ జరిపించి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రంలో కోరారు.

## ఏఎస్ఐ పదోన్నతి పొందిన అంజయ్య




**సుల్తానాబాద్, జనవరి 27 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అంజ య్య ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు.గత మూ డు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అంజయ్యకు పదోన్నతి దక్కడంతో సోమవారం రామగుండం కమిషనర్ శ్రీనివాసులు చేతుల మీదుగా ఏఎస్ఐ పదోన్నతి చిహ్నాం ను పొందారు. ఏఎస్ఐగా పదోన్నతి దక్కడంతో పోలీస్ స్టేషన్లో సిబ్బంది తోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# జైజవాన్ కాలనీలో స్టేజ్ పార్కు ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మేడ్చల్ ప్రతినిధి, జనవరి27,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధి జమ్మిగడ్డ లో గల జై జవాన్ కాలనీ మాజీ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై జవాన్ కాలనీ స్టేజ్ పార్క్ ను స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం ఏ కరిం, సహాయ కార్యదర్శి జిఎస్ ఎన్ రావు, కోశాధికారి రాజు , సాహెబ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం

- ఖానాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు




**అనంతగిరి,జనవరి 27 (వుదయం ప్రతినిధి) :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... దశాబ్దాలం పాటు ఆయన చేసిన సామాజిక ఉద్యమాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. కృష్ణ మాదిగ మాదిగ ఉప కులాలకు విద్య ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారన్నారు. మాదిగ దండోరా ఉద్యమంతో కృష్ణమాదిగ అనిత కాలంలో మాదిగల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారు అని, మాదిగ దండోరా ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపింప చేశారని అన్నారు. ఆయన సాధ్యంలో ఏబిసిడి వర్గీకరణకై పోరాడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమపంగు నాగేశ్వరరావు ,బండ్ల శ్రీను, సోమపంగు మోహన్ రావు, సోమపంగు సహదేవ, సోమపంగు జమీస్, సోమపొంగు చిన్న వీరయ్య, ఇజ్రాయిల్, శ్రవణ్, సుందర్ రావు, సందీప్, రమేష్, మోసయ్య, చార్లెస్, మధు ,బాబు అన్నారు.

## వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి




టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటే వేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్లైన్స్ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఓటీటీలోకి 'పుష్ప 2'



గతేడాది డిసెంబర్ 05న థియేటర్లలో విడుదలైన 'పుష్ప 2' సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసేసింది. మొదటి రోజు నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటివరకు రూ. 1890 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. ఇటీవలే రిలీజ్ చేసిన పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ కు కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. కొత్త సీన్లను చూడడానికే ఆడియెన్స్ థియేటర్లకు పరుగులు తీస్తున్నారు. దీంతో చాలా చోట్ల ఇప్పటికీ పుష్ప 2 థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. ఇదిలా ఉంటే పుష్ప 2 సినిమా థియేటర్లలో రిలీజై దాదాపు రెండు నెలలు కావస్తోంది. దీంతో ఈ బ్లాక్ బస్టర్ మూవీని ఎప్పుడెప్పుడు ఓటీటీలో చూద్దామా? అని చాలామంది వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెర పడనుంది. మరో మూడు రోజుల్లో అల్లు అర్జున్ సినిమా ఓటీటీలోకి రానుంది. పుష్ప 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. థియేటర్లలో విడుదల అయిన 56 రోజుల తర్వాతే డిజిటల్ స్ట్రీమింగ్ అవుతుందని ఇదివరకే ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే 'పుష్ప2: ది రూల్' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. అభిమానులను సర్ప్రైజ్ చేస్తూ రీలోడెడ్ వెర్షన్ను డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తుంది. జనవరి 30 నుంచి నెట్ఫ్లిక్స్ లో పుష్ప 2 స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు పుష్ప 2 రీలోడెడ్ వర్షన్ గురువారం రిలీజ్ కానున్నట్లు నెట్ ఫ్లిక్స్ యాప్లో చూపిస్తోంది. కాగా డిసెంబరు 5న 3 గంటలా 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప2'కు అదనంగా మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలకు పెరిగింది. ఇప్పుడు ఓటీటీ వెర్షన్ను కూడా ఇదే రన్ టైమ్ తో స్ట్రీమింగ్ చేయనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నూ పుష్ప 2 స్ట్రీమింగ్ కానుంది.

## ట్రైలర్ రిలీజ్‌కు తండేల్ రెడీ




టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## పెళ్లి తరువాత కూడా గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత





అక్కినేని నాగచైతన్య సమంత డివోర్స్ తర్వాత, శోభితా దూళిపాళ్ల తెరపైకి వచ్చింది. వీరి విడాకుల అనంతరం ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతూనే వచ్చింది. చైతూ, శోభితా ప్రేమలో ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయి.ఇక వీటన్నింటి మధ్య ఆ వార్తలనే నిజం చేస్తూ నాగచైతన్య, శోభితను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని కోడలిగా మారిన తర్వాత శోభిత అందం విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా తన గ్లామర్ ఫొటోలతో నెట్టింట్లో తెగ రచ్చ చేస్తోంది.దీంతో ఏంటీ శోభితా సమంతను బీట్ చేయాలని చూస్తుందా ఏంటీ... నాగచైతన్యకు భార్య అయిన తర్వాత గ్లామర్ తో అందాల ట్రీట్ ఇస్తుంది అంటున్నారు కొందరు.మరికొందరేమో, సమంత గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తే తప్పు పట్టారు, మరి ఇప్పుడు శోభితా చేసేది కరెక్టనే అక్కినేని కోడలు అయిన తర్వాత హద్దులు దాటి మరి గ్లామర్ అరాచకం సృష్టిస్తుంది. ఇదేంటి అంటూ ప్రశ్నిస్తున్నారు.

## అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ





నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ. ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

## కన్నప్పలో ప్రభాస్ కీలక పాత్ర



ప్రభాస్‌ని స్క్రీన్‌పై ఎన్ని అవతారాల్లో చూసిన చాలు అనిపించడం లేదు. అందుకేనేమో రెబల్ ఫ్యాన్స్ 'కన్నప్ప'లో ప్రభాస్ లుక్ కోసం చాలా ఎగ్జైట్ అవుతున్నారు. ఈ బజ్ ని దృష్టిలో పెట్టుకొనే మంచు విష్ణు మెగా ప్లాన్ వేశాడు. ఇప్పటి వరకు సినిమాలోని కీలక పాత్రల లుక్స్ అని రిలీజ్ చేసిన విష్ణు.. ప్రభాస్ లుక్ మాత్రం కాస్త ఆలస్యం చేశాడు. గత సోమవారం శివుడి పాత్రలో అక్షయ్ లుక్ రిలీజ్ చేయగా, కేవలం ప్రభాస్ లుక్ మాత్రమే బాకీ ఉంది. మరోవైపు ఈ సినిమా రిలీజ్ ఏప్రిల్ మాసంలో ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ లుక్ ని మహాశివరాత్రికి రిలీజ్ చేస్తారేమో అంతా భావించారు. కానీ విష్ణు సూపర్ ట్విస్ట్ ఇచ్చాడు. ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పుడు ప్రభాస్ ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. ఎందుకంటే అందరి పాత్రలు ఎంతో కొంత కనిపించిన ప్రభాస్ నామాల దర్శనంతోనే ఫ్యాన్స్ కి సరిపెట్టేశాడు విష్ణు. విష్ణుకు కావాల్సింది కూడా అదే. ఎందుకంటే దీంతో ప్రభాస్ ని చూడటానికి అందరిలో స్పెషల్ బజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే విష్ణు తన సోమవారాల సెంటి మెంట్ తో వచ్చే సోమవారం(ఫిబ్రవరి 3)న ప్రభాస్ పోస్టర్ రిలీజ్ చేస్తామని ప్రకటించాడు. ప్రస్తుతానికి ఒక హాఫ్ పోస్టర్ ని రిలీజ్ చేశాడు. చాలామంది ఎక్స్‌పెక్ట్ చేసిన దానికంటే ప్రభాస్ విభిన్నంగా కనిపించడంతో ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఇంటర్నెట్ లో ప్రభాస్ లుక్ లీక్ అయ్యింది. దీన్ని విష్ణు ఎలా కవర్ చేస్తాడో తెలియాలి అంటే ఫిబ్రవరి 3 వరకు వెయిట్ చేయాల్సిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741